




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 02-12-2022 | VIJAYABHANU DAILY ✱ VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 68 పేజీలు : 09 వెల : 1 రూపాయి


## ఉగాది నాటికి విలేజ్ క్లినిక్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



తాడేపల్లి (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య, ఆరోగ్య శాఖపై గురువారం సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, ఆరోగ్యశ్రీ, నాడు-నేడు కార్యక్రమాలు తదితర అంశాలపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష జరిపారు. అయితే, అక్టోబరు 21న ప్రారంభించిన ఫ్యామిలీ డ్యాక్టర్ కాన్సెప్ట్ పైలెట్ ప్రాజెక్టు అమలుపై సీఎం జగన్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ప్రాజెక్టు అమలుకోసం తీసుకుంటున్న చర్యలను, పైలెట్ ప్రాజెక్టు అమలులో గుర్తించిన అంశాలను అధికారులు వివరించారు.

ఈ క్రమంలో అధికారులు.. 26 జిల్లాల్లో నెలరోజుల వ్యవధిలో 7,166 విలేజ్ క్లినిక్స్‌లలో రెండుసార్లు చొప్పున, 2,866 విలేజ్ క్లినిక్స్‌లలో ఒకసారి చొప్పున ఫ్యామిలీ డాక్టర్ 104 వాహనంతో పాటు వెళ్లారని తెలిపారు. డిసెంబర్‌లో అదనంగా మరో 260.. 104 వాహనాలు సమకూర్చుకుంటున్నట్టు అధికారులు వెల్లడించారు. దీంతో పూర్తిస్థాయిలో 104 వాహనాలు అందుబాటులోకి రానున్నట్టు స్పష్టం చేశారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ వల్ల వైద్య సిబ్బందిలో వివిధ విభాగాల మధ్య సమన్వయం, సమర్థత గణనీయంగా పెరిగాయన్నారు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు, గర్భవతుల ఆరోగ్యంపైన కూడా పరిశీలన చేస్తున్నామన్న అధికారులు తెలిపారు. ఎనీమియాతో బాధపడుతున్న వారిని కూడా గుర్తించి చికిత్స అందిస్తున్నామని చెప్పారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నెలరోజుల వ్యవధిలో 7,86,226 మందికి సేవలందించామని వెల్లడించారు. హైపర్ టెన్షన్‌తో బాధపడుతున్న 1,78,387 మందిని, 1,25,948 మంది మధుమేహంతో బాధపడుతున్నారని గుర్తించినట్టు తెలిపారు. వీరికి వైద్యసాయం అందించినట్టు స్పష్టం చేశారు.

సీఎం వైఎస్ జగన్ ఆదేశాలు

- ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో క్రమం తప్పకుండా మందులు ఇవ్వడమే కాదు.. వారు ఎలాంటి ఆహారం తీసుకోవాలన్నదానిపై

తరువాయి 2లో..

## పదవుల్లో బీసీలకు ఎప్పుడూ లేనంత ప్రాధాన్యత



విజయవాడ: ఈ నెల 7న విజయవాడలో 'జయహో బీసీ.. వెనుకబడిన కులాలే వెన్నెముక' పేరుతో మహాసభ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేతలు సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, జోగి రమేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, మార్గాని భరత్, ఎమ్మెల్యే అదీప్‌రాజ్, ఎమ్మెల్సీలు కృష్ణమూర్తి, సునీత, రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. పదవుల్లో బీసీలకు ఎప్పుడూ లేనంత ప్రాధాన్యత దక్కిందన్నారు. ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం అనంతరం జోనల్ సమావేశాలు జరుగుతాయని, బీసీ నేతలంతా హాజరవుతారని ఆయన తెలిపారు. "చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు. తన జీవితంలో మళ్లీ సీఎం అవ్వలేడు. ఆయన కేవలం తన కులం, తన కుటుంబం, తన మనుషుల కోసమే పనిచేశాడు. మూడు సార్లు సీఎం చేసిన ప్రజలను

తరువాయి 4లో..

## సీఎం జగన్‌ను కలిసిన సీఎస్ జవహర్‌రెడ్డి



తాడేపల్లి: ఆంధ్రప్రదేవ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం సీఎం జగన్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. సమీర్ శర్మ పదవీ విరమణ నేపథ్యంలో కొత్త సీఎస్‌గా జవహర్‌రెడ్డిని నియమిస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త ప్రధాన కార్యదర్శిగా ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 1990 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి జవహర్‌రెడ్డి.. సీఎంకు ప్రత్యేక కార్యదర్శిగా పని చేశారు.

## సీఎం జగన్‌ను కలిసిన సమీర్ శర్మ, పూనం మాలకొండయ్య



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మాజీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ, సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూనం మాలకొండయ్య గురువారం మర్యాదపూర్వకంగా

తరువాయి 2లో..

## ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకరించండి

- ఇన్వెస్ట్ ఇండియా సీఈఓ దీపక్ బగ్లాను కోరిన మంత్రి అమర్నాథ్
- గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు నిర్వహణపై చర్చ



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గట్టి పట్టుదలతో ఉన్నారు. గడచిన మూడు సంవత్సరాలలో పలు కొత్త కంపెనీలు రాష్ట్రంలో ఉత్పత్తిని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మరికొన్ని కంపెనీలు ఉత్పత్తికి సిద్ధంగా ఉండగా, రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఆయన ఆదేశాలతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి అమర్నాథ్ గురువారం ఢిల్లీ వెళ్లారు. అక్కడ ఆయన ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో దీపక్ బగ్లాతో భేటీ అయ్యారు. భారతదేశంలో

తరువాయి 2లో..



## హిందూ ధర్మ ప్రచారంలో 502 ఆలయాలు నిర్మాణం



వార్త 8లో




# గీతం నర్సింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై ర్యాలీ




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో స్థానిక రుషికొండ పరిసర గ్రామాలలో వ్యాధి నిర్మూలనపై చైతన్య ర్యాలీని గురువారం నిర్వహించారు. ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.లక్ష్మమ్మ ర్యాలీని జండా ఊపి ప్రారంభిస్తూ ప్రపంచంలో ఇప్పటి వరకు ఎయిడ్స్ బారిన పడి 40 మిలియన్ల మంది మరణించారని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎయిడ్స్ చికిత్స విషయంలో వివక్షత లేకుండా అందరికీ వైద్యం అందాలన్న ఉద్దేశ్యంలో ఎయిడ్స్ చికిత్సలో సమానత్వం అనే నినాదాన్ని ఈ ఏడాది ప్రపంచ దేశాలు పాటృచాలని సూచించిందన్నారు.

ఎయిడ్స్ వ్యాధి నుంచి చిన్నపిల్లలు, గర్భిణులు లకు సహితం చికిత్స అందేలా చూడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతిఒక్కరి పైన ఉన్నదన్నారు. ర్యాలీలో ఇనిస్టిట్యూట్ అసోసియేట్ ప్రొఫెసర్ సి.హెచ్.లావణ్య, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ టి.మాలతి, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛంధంగా నగరం నుండి పందులు తరలింపు

## - జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్వచ్ఛందంగా పందుల పెంపకం దారులు తమ పందులను నగరం నుండి తరలిస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జివిఎంసి కమిషనర్ ఆదేశాల ప్రకారం అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు, ఎఎంఓహెచ్ డాక్టర్లు ఎన్. కిషోర్, కిరణ్ ఆధ్వర్యంలో అనకాపల్లి, గాజువాక, వేపగుంట, జ్ఞానపురం జోన్లలో పందుల నిర్మూలన కొరకు 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నాలుగు జోన్లలో సుమారు 106 పందులను కాల్చివేయడం జరిగిందని, కొంతమంది పందుల పెంపకం దారులు సుమారుగా 400 పందులను స్వచ్ఛందంగా నగరం నుండి బయటకు తరలించారని వెటర్నరి డాక్టర్ కిషోర్ తెలిపారు. పర్యావరణానికి, నగర పరిశుభ్రతకు, ప్రజారోగ్యానికి తీవ్ర విఘాతం కల్పిస్తున్నందున వీటి నిర్మూలన అవసరమని తెలిపారు. పందుల పెంపకం దారులను చాల సార్లు హెచ్చరించినప్పటికీ వారిలో మార్పు రానందున వారి పందులను ప్రత్యేక బృందాలతో నిర్మూలించడం జరుగుతుందని, అంతే కాకుండా ప్రజారోగ్యానికి హాని కలిగించే పందులు తొలగించని యెడల, పెంపకం దారులు జివిఎంసి సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన యెడల పెంపకం దారులపై బైండోవర్ కేసులు పెడతామని తెలిపారు. ఈ పందులు నిర్మూలనా కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట రమణ, గన్ మ్యాన్లు నాయుడు, రాము తదితరులు పాల్గొన్నారు.




50వ వార్డు టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్, బొడ్డేపల్లి లలిత, ఆధ్వర్యంలో మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా గురువారం మురళీనగర్ లో ఉన్న వానప్రస్థ వృద్ధాశ్రమం ఆశ్రమంలో వృద్ధులకి అన్నదానం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ చిక్కాల విజయబాబు, కుట్ట కార్తీక్, ఈతలపాక సుజాత, జాన్, ప్రమీల రావు, ఆదిలక్ష్మి, శ్రీదేవి, పాల్గొన్నారు.

## ఒరిస్సా ఖుర్దా జాతీయ రహదారిపై

# ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు
- అక్కడికక్కడే నలుగురు మృతి
- గురువారం తెల్ల జామున దుర్ఘటన



ఖుర్దా రోడ్డు క్రైమ్ (విజయభాను న్యూస్): ఒరిస్సా రాష్ట్రం ఖుర్దా రోడ్డు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది .ఆగి ఉన్న లారీని వెనకనుంచి కారు ఢీకొన్న సంఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. గురువారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ విషాద సంఘటనలో విశాఖకు చెందిన నలుగురు వ్యక్తులు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. అందులో నగరంలోని బీచ్ రోడ్డు ప్రాంతానికి చెందిన బ్యూటీషియన్ మారియా ఖాన్(24), విశాలాక్షి నగర్ ప్రాంతానికి చెందిన రాఖి(45), ఫోటోగ్రాఫర్ కబీర్ తో పాటు మరో వ్యక్తి చనిపోయినట్లు ప్రాథమిక సమాచారం .ఈ నలుగురు భువనేశ్వర్ లోని ఓ వివాహానికి వెళుతుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. సంఘటన గురించి తెలిసిన వెంటనే మృతుల బంధువులు స్నేహితులు హుటాహుటిన ఖుర్దాకు బయలుదేరి వెళ్లారు.

# జగనన్న ఇల్లెక్కడన్న

## - ఖాళీ స్థలాల దర్శనం... ఎక్కడ ప్రారంభం కానీ నిర్మాణాలు



పెందుర్తి (విజయభాను న్యూస్) : జగనన్న కాలనిలల్లో కాళీ స్థలాలు తప్ప ఎలాంటి నిర్మాణాలు లేవని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు ఆరోపించారు.

పెందుర్తి మండలం ముదపాక లోని జగనన్న కాలనీని సీపీఐ ప్రతినిధి బృందం గురువారం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి నేటికి ఎలాంటి చర్యలు చేపట్టాలేదని, ఇక్కడి పరిస్తుతలను చూస్తే ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావన్న అనుమానం కలుగుతోందని, ఇప్పటికే కొంతమంది వైసీపీ పెద్దల కన్ను ఈ స్థలాలపై పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు నివాసయోగమైన పరిసర ప్రాంతాల్లో ఇల్లులు మంజూరు చేయాలి గాని నగరానికి 35 కిలోమీటర్ల దూరంలో స్థలాలు కేటాయిస్తే సామాన్య మధ్యతరగతి వర్గం ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి మొత్తం నిర్మాణాలను పూర్తి చేసి పేదలకు అందజేయాలని తద్వారా ప్రభుత్వం నిజాయితీ ని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 5 న జిల్లా మండల రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల ముందు అర్హులైన లబ్ధిదారులతో సీపీఐ ఆందోళన చేపడుతుందని అన్నారు.

పర్యటనలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, ఎ విమల, క్షేత్రపాల్, నాయకులు విజయ, రవనమ్మ, ఆసిరి నాయుడు, రాము, శ్రీను, శ్రీ రాము, ఈశ్వర రాజు, గోవిందా,మిన్నరావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఉగాది నాటికి విలేజ్ క్లినిక్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి

సూచనలు కూడా ఇవ్వాలి.

- ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి తగిన స్థాయిలో సన్నద్ధం కావాలి.
- అవసరాలకు తగిన విధంగా 104 వాహనాలను సమకూర్చుకోవాలి.
- ఎక్కడా ఖాళీలు లేకుండా సిబ్బందిని భర్తీచేయాలి. ఆలోగా విలేజ్ క్లినిక్స్ నిర్మాణాలను పూర్తిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి.
- ఉగాది కల్లా వీటిని పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలి.
- ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలులో స్త్రీ శిశుసంక్షేమ శాఖను భాగస్వామ్యం చేయాలి.
- పిల్లలు, గర్భవతులు, బాలింతల్లో ఎనీమియాతో బాధపడుతున్న వారిని గుర్తించి ఆ డేటాను స్త్రీ శిశుసంక్షేమశాఖకు బదిలీచేయాలి. డేటా ప్రకారం ఆయా లక్షణాలున్నవారికి పౌష్టికాహారం, మందులు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలి.
- గ్రామ సందర్శనలో భాగంగా ఫ్యామిలీ డాక్టర్ ఆ గ్రామంలో మంచానికి పరిమితమైన రోగులను తప్పనిసరిగా కలవాలి.
- వైద్య, ఆరోగ్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగించాలి.
- ఆరోగ్యశాఖలోని ఆశా వర్కర్ స్థాయి వరకూ కూడా ట్యాబులు లేదా సెల్‌ఫోన్లు ఇవ్వాలి.
- ఇందులో వైద్య, ఆరోగ్య రంగానికి సంబంధించి అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్యశ్రీ సహా వివిధ కార్యక్రమాలకు సంబంధించిన యాప్‌లు ఉంచాలని ఆదేశించారు.
- ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కలిగించాలి. ఏ వ్యాధికి ఏ ఆసుపత్రిలో చికిత్స లభిస్తుందన్నది బాధితులకు తెలియాజేయాలి.
- ఎవరికైనా ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించాలంటే.. సంబంధిత చికిత్సను అందించే నెట్‌వర్క్ ఆసుపత్రి వివరాలు వెంటనే తెలిసేలా యాప్‌ను రూపొందించాలి. సంబంధిత ఆసుపత్రి లొకేషన్‌తో పాటు డైరెక్షన్ కూడా చూపేలా ఈ యాప్ ఉండాలి.
- ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు దగ్గర నుంచి కూడా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రి గురించి గైడ్ చేసే పరిస్థితి రావాలి.

ప్రజలకు కూడా ఈ యాప్ అందుబాటులో ఉండేలా చూడాలి. ఆరోగ్య శ్రీసాఫ్ట్‌వేర్ కూడా బాగా మెరుగుపరచాలి.

- ఎవరైనా తమకు వైద్యం కోసం ఎక్కడకు వెళ్లాలి? ఏ జబ్బుకు ఎక్కడ వైద్యం అందుతుంది? దీనికి ఆరోగ్య శ్రీ సేవలు ఎక్కడ అందుతాయి అన్నదానిపై లొకేషన్ సైతం తెలియజేసేలా యాప్‌లో వివరాలు ఉండాలి.
- అలాగే ఫ్యామిలీ డాక్టర్ సంబంధిత గ్రామానికి వెళ్లినప్పుడు కూడా రియల్‌టైం డేటా కూడా రికార్డు చేయాలి. దీనివల్ల సిబ్బంది మధ్య సమన్వయం, వివిధ విభాగాలు తీసుకునే చర్యల మధ్య కూడా సమన్వయం చక్కగా కుదురుతుంది. - ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పర్యవేక్షణకు సమర్థయంత్రాంగం ఉండాలి. రాష్ట్రస్థాయిలో, అసెంబ్లీ స్థాయిలో, మండల స్థాయిలో అధికారులను ఉంచాలి. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటుచేయాలి. ఆరోగ్యరంగంలో ఎలాంటి ఫిర్యాదునైనా 104 ద్వారా స్వీకరించాలని, విలేజ్ క్లినిక్స్ సహా అన్నిచోట్లా ఈ నంబర్‌ను ఉంచాలని సీఎం జగన్ ఆదేశించారు.
- ఆరోగ్యశ్రీ సేవల విషయంలో ఏమైనా తప్పులు ఉంటే కచ్చితంగా చర్యలు తీసుకోవాలి. సరిగ్గా సేవలు అందించకపోవడం, సేవల్లో నాణ్యత లేకపోవడం వంటి అంశాలపై కచ్చితంగా దృష్టిపెట్టాలి. నెగిటివ్ ఫీడ్‌బ్యాక్‌పై కచ్చితంగా పరిశీలన, చర్యలు ఉండాలి. డయాలసిస్ పేషెంట్లకు సేవలందించేందుకు 108 వాహనాలు వినియోగించుకోవాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జీ ఎస్ నవీన్ కుమార్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జి నివాస్, ఆరోగ్యశ్రీ సీఈఓ ఎం ఎన్ హరేంద్రప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ డి మురళీధర్ రెడ్డి, ఏపీవీవీపీ కమిషనర్ వి వినోద్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ (డ్రగ్స్) రవి శంకర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు

# సహకరించండి

పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచే యాజమాన్యాలకు ఇన్వెస్ట్ ఇండియా సంస్థ మార్గదర్శకంగా నిలుస్తుంది. ఏఏ పరిశ్రమలు ఏఏ రాష్ట్రాల్లో నెలకొల్పడానికి అనువైన పరిస్థితులు ఉంటాయన్న సమాచారాన్ని ఈ ఇన్వెస్ట్ ఇండియా సంస్థ తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో మంత్రి అమర్నాథ్ దీపక్ బగ్లాతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్లో గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాలకు చెందిన పరిశ్రమలు నెలకొల్పటానికి అనువైన పరిస్థితులు ఉన్నాయని అమర్నాథ్ ఆయనకు తెలియజేశారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే యాజమాన్యాలను తొలుత ఆంధ్రప్రదేశ్ కు పంపించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లో సరళమైన పారిశ్రామిక విధానం అమల్లో ఉందని, మౌలిక సదుపాయాలతో కూడిన భూమి అందుబాటులో ఉందని, దీంతోపాటు నైపుణ్యం కలిగిన సిబ్బంది కూడా ఏపీలో పుష్కలంగా ఉన్నారని మంత్రి అమర్నాథ్, దీపక్ బగ్లాకు చెప్పారు. మంత్రి అభ్యర్థనపై దీపక్ సానుకూలంగా స్పందించారు. ఇదిలా ఉండగా వచ్చే ఏడాది మార్చి నెలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్-2023 నిర్వహణపై కూడా మంత్రి అమర్నాథ్, దీపక్ బగ్లాతో చర్చించారు. ఈ సదస్సుకు ఏఏ దేశాల నుంచి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించాలన్నటువంటి అంశాలపై చర్చించారు.

మంత్రి అమర్నాథ్ వెంట ప్రభుత్వ విప్ ధర్మ శ్రీ, పరిశ్రమ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ సృజన తదితరులు ఉన్నారు.

# సీఎం జగన్‌ను కలిసిన సమీర్ శర్మ



కలిశారు. సమీర్ శర్మకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్‌గా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ టూ చీఫ్ మినిస్టర్‌గానూ.. డాక్టర్ పూనం మాలకొండయ్యకు సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఏపీ ప్రభుత్వం నూతన బాధ్యతలు అప్పగించింది.

# లిఫ్టింగ్ లో ప్రతిభ కనబరిచిన తరుణ్ కు అభినందనల వెల్లువ



గాజువాక (విజయభాను న్యూస్ ): ఏపీ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ మెన్ అండ్ ఉమెన్ చాంపియన్ షిప్ 2022-23 గత నెల 26 నుండి 28వ తారీఖున గుంటూరు ఏఎన్ యు ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పెదగంట్యాడ మండలంలో సత్య హెల్త్ జిమ్ శిక్షణ పొందిన ముద్దాడ తరుణ్ మెన్ వెయిట్ లిఫ్టింగ్ లో 81 కేజీల విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని స్నాక్ - 115 కేజీలు క్లీన్ జీక్ 150 కేజీలు మొత్తం 265 కేజీల బరువు ఎత్తి స్ట్రాంగ్ మెన్ అవార్డు దక్కించుకున్న శుభసందర్భంగా ముద్దాడ తరుణ్ ను స్థానిక టి ఎన్ ఆర్ కళ్యాణమండపంలో గురువారం సత్య హెల్త్ జీమ్ కోచ్ ఎస్ రాజారావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశిష్ట అతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డిలు పాల్గొని వారి చేతులమీదుగా తరుణ్ ను అభినందించి సత్కరించారు. ఈ సంధర్భంగా అతిథులు మాట్లాడుతూ మన ప్రాంతంలో శిక్షణ పొంది రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానంలో తరుణ్ విజేతగా నిలవడం చాలా గర్వంగా ఉందన్నారు. తరుణ్ భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రథమ స్థానంలో రాణించి మన ప్రాంతానికి, రాష్ట్రానికి మరింత ఖ్యాతిని తీసుకురావలని ఆశించారు. యువతను ప్రోత్సహిస్తూ ఉత్తమ శిక్షణ ఇస్తూ వారి బంగారు భవిష్యత్తుకు పునాధులు వేస్తున్న కోచ్ రాజారావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, గంగులూరి రోజారాణి, పల్లా పెంటారావు, తరుణ్ తండ్రి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని

## తాసిల్దార్ బి.సత్యనారాయణ కి వినతి పత్రం



సబ్బవరం (విజయభాను న్యూస్) : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో శ్రీ దుర్గామాంబ భవన నిర్మాణ కార్మికులు గురువారం ధర్నా చేసి దుర్గామాంబ భవన నిర్మాణ కార్మికులు జిల్లా కార్యదర్శి జి అప్పారావు (చంటి) తాసిల్దార్ బి.సత్యనారాయణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు . 2019 సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న క్లైమలను వెంటనే చెల్లించాలని అన్నారు. రాష్ట్రంలో 32రకాల పనులు చేస్తూన్నా భవననిర్మాణ కార్మికలు వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి భవన నిర్మాణ కార్మికలు ఇసుక కోరత కొంత కాలం పనులు లేక ఇబ్బందులు పడితే,కరోనా క్షష్టకాలంలో లాక్ డౌన్ మరింత మంది అకలి చావులకు గురైనారు. అయ్యనా రాష్ట్రం ఒక్కరూపాయి సహయం చేయులేదు.భవన నిర్మాణ కార్మికల సంక్షేము బోర్డు నుండి అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలను నవరత్నాలతో ముడి పెట్టి నిలిపివేసింది అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గామాంబ భవన నిర్మాణ కార్మికులు సంఘం మాజీ అధ్యక్షులు గోపి సత్యం , ఉపాధ్యక్షుడు ఏలూరి వెంకట రమణ సంయుక్త కార్యదర్శి.తిర్నదు ,కోశాధికారి గొంప ముత్యాల నాయుడు (హైటెక్ మేస్త్రి).తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి గూటికి రఘునాథ్.....! త్వరలోనే జగన్ సమక్షంలో కండువా..

## - ఎంపీ టికెట్ కోరిన కొణతాల - స్పష్టత రాక ఆలస్యం...



అనకాపల్లి (విజయభాను న్యూస్) : కొన్నాళ్లుగా రాజకీయాలకు దూరంగా ఉన్నా ప్రస్తుతం వైసీపీ గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పార్టీ సీనియర్ నేతలతో ఈ మేరకు చర్చలు జరిపినట్లు సమాచారం .గత ఎన్నికల్లోనే ఆయన సోదరుడు రామకృష్ణతో కలిసి వైసిపి తీర్థం పుచ్చుకుందామని అనుకున్నప్పటికీ కొన్ని కారణాలవల్ల అది నెరవేరలేదు. అప్పటినుండి దూరంగా ఉన్నారు అయితే కొణతాల రామకృష్ణ ఇప్పటికీ ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రఘునాథ్ ఇక ఆయన ప్రమేయం లేకుండా వైసిపి గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. ఆయన అనకాపల్లి పార్లమెంటు సీటు ఇస్తే పోటీ చేస్తానని అవకాశం ఇప్పించాలని కోరినట్లు తెలిసింది. అయినప్పటికీ ఎటువంటి స్పష్టత హమి రాలేదు. జగన్మోహన్ రెడ్డి సైతం రమ్మనండి ఏదో ఒకటి చేద్దాం అని చెప్పినట్లు సమాచారం. హామీ అయితే ఇవ్వలేమని తేల్చి చెప్పినట్టు తెలిసింది. కొద్దిరోజులుగా వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా బలోపేతమైన రఘునాథ్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబంతో మంచి సంబంధాలు ఉన్నాయి రాజకీయాల్లో చేరిన 1989 నుండ రాజశేఖర్ రెడ్డి తో కూడా తరచూ కలిసేవారు. 2009లో ఎంపీగా పోటీ చేయాలని ఆఫర్ వచ్చినప్పటికీ కొణతాల రామకృష్ణ అన్ని పదవులు మనకే అనే వాదన ప్రజల్లో కి వెళితే ఇబ్బందులు వస్తాయని తిరస్కరించడం జరిగింది. దాంతో ఆ పదవిని చివరి నిమిషంలో సబ్బం హరిణి వరించింది. అలా గెలుపు చేజారిన రఘునాథ్ ఈసారి ఎలాగైనా పోటీ చేయాలని భావిస్తున్నారు 2014లో అనకాపల్లి అసెంబ్లీ సీటు వైసీపీ నుండి ఇచ్చినప్పటికీ పీల గోవింద సత్యనారాయణ చేతిలో స్వల్ప తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. అనంతరం రఘునాథ్ పార్టీకి దూరంగా ఉండిపోయారు తర్వాత పరిణామాలు మారటంతో అదే గోవింద సత్యనారాయణ కుమారుడికి తన కుమార్తెను ఇచ్చి వివాహం చేశారు వియ్యంకుడయ్యారు. ఆయన టిడిపిలో ఉన్నప్పటికీ తాను వైసీపీలో చేరేందుకు మాత్రం వెనకాడ లేదు కుటుంబం కుటుంబమే రాజకీయాలు రాజకీయాలు అనే ధోరణిలో వ్యవహారాలు జరుగుతున్నాయి.. ఇప్పటికే రఘునాథ్ అంతరంగికలతో చర్చించినట్లు సమాచారం తన సోదరుడు రామకృష్ణ ఎంపీగా మంత్రిగా పనిచేయటంతో రఘునాథకు జిల్లాలోని రాజకీయ వర్గాలతో సంబంధాలు బాగానే ఉన్నాయి. వాక్చాతుర్యం అందరితో కలిసి ఇముడిపోయే తత్వం..

ఆకట్టుకునే ముఖ వర్చస్సు... బీటెక్ చదువుకున్న అవగాహన... రాజకీయాలపై పట్టు ...మంచి ప్రసంగాలు చేయడంలోనూ దిట్ట... బీసీ వర్గానికి చెందిన వారు కావటం యువకుడు విద్యావంతుడు కావడం ఆర్థికంగా స్థితిమంతులు కావటం రఘునాధకు కలిసి వచ్చే అంశం... జగన్మోహన్ రెడ్డితో ఉన్న సంబంధాల మేరకు పార్లమెంటుకు కాకపోయినా అసెంబ్లీకైనా అవకాశం రావచ్చని అనుచరులు భావిస్తున్నారు. టికెట్టు వచ్చినా రాకపోయినా రాబోయేది అధికారం చేపట్టబోయేది వైసిపి ఏ కాబట్టి అందులో ఉండటమే మేలు అనే నిర్ణయానికి రఘునాథ్ వచ్చారు అన్న రామకృష్ణతో సంబంధం లేకుండా తన ప్రయత్నాలు చేసుకోబోతున్నారు. ముందు ముందు ఆ పరిణామాలు ఎలా ఉంటాయో చూడాల్సి . ఉంది ఆయన మాత్రం వైసీపీలో చేరేందుకు మాత్రం సిద్ధంగా ఉన్నారని వారి అనుచరులు తెలిపారు .త్వరలోనే గంటా శ్రీనివాసరావు వంటి వారు పార్టీలో చేరటం కూడా ఖాయమని ప్రచారం జరుగుతుంది ఆయనతో కూడా సంబంధాలు ఉన్న రఘునాథ్ అతనితో కలిసి వెళ్తారా లేదంటే స్వతంత్రంగానే వెళ్తారా అనేది వేచి చూడాలి ఏది ఏమైనా ముందు ముందు రఘునాథ్ నిర్ణయంతో అనకాపల్లిలో తిరిగి రాజకీయ వేడి కొనసాగే అవకాశం ఉంది. మాజీ మంత్రి కొణతాల ,మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కుటుంబంతో విభేదాలు ఉన్నాయి. అదే పరిస్థితిలో ఇద్దరి మధ్య సఖ్యత కొనసాగుతుందా లేదంటే ఇతని వ్యవహారాలు చూసుకుంటూ రాజకీయాలు చేస్తారో చూడాలి .అమర్నాథ్ తో కూడా కలిసి ఎమ్మెల్యేగా ఆయన ఎంపీగా 2014లో పోటీ చేసిన పరిస్థితి ఉంది. కనుక ఇరువురి మధ్య ఎటువంటి విభేదాలు ఉండకపోవచ్చు. ఏది ఏమైనా అందరితో సత్యతగా ఉంటూనే ముందుకు పోవాలని రఘునాథ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం ఉన్నత కుటుంబానికి చెందిన రఘునాథ్ పెద్ద బెల్లం వ్యాపార వర్గానికి చెందినవారు కావడం కూడా కలిసి వచ్చే అంశం రైతాంగంతో సంబంధాలు ఉన్నాయి ఈ పరిణామాలు కలిసి వస్తాయని భావిస్తున్నారు వేచి చూడాలి మరి....

# 550 లక్షలుతో ప్రాజెక్ట్ అమలుపై సంతకం చేసిన ఎన్టీపీసీ సిజిఎమ్



పరవాడ (విజయభాను న్యూస్) : ఎన్టీపీసీ సియస్ అర్ - ఘుసస్టైనబుల్ డెవలప్మెంట్ ఇనిషియేటివ్స్ కింద, అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరిలో 3 సంవత్సరాల ప్రాజెక్ట్ "కమ్యూనిటీ బేస్డ్ ఎకో-టూరిజం" కేంద్రం 2022-23 నుంచి 2024-25 వరకు జిల్లా అటవీ కార్యాలయం, విశాఖపట్నం ద్వారా చేపట్టబడింది.ఈ విషయమై అనంత్ శంకర్, ఐఎఫ్ యస్ , జిల్లా అటవీ అధికారి, విశాఖపట్నం ఎన్టిపిసి సింహాద్రి సందర్శించి ఎన్టిపిసి సీనియర్ అధికారులతో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో, 3 సంవత్సరాల ప్రాజెక్ట్ విలువ రూ. 550.00 లక్షలతో 3 సంవత్సరాల ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి ఎన్టిపిసి సింహాద్రి చీఫ్ జనరల్ మేనేజర్ గిరీష్ చంద్ర చౌక్ మరియు విశాఖపట్నం డిఎఫ్ ఒ అనంత్ శంకర్ ఒప్పందంపై సంతకం చేశారు. (2022-23 నుంచి 2024-25 వరకు)చేసారు.ఈ ఒప్పందం ప్రకారం ఎన్టిపిసి సింహాద్రి, ఎన్టిపిసి 2022-23 లో రూ. 250 లక్షల ఆర్థిక సహాయాన్ని మరియు 2023-24 మరియు 2024-25లో తదుపరి వాయిదాలను అందిస్తుంది. ప్రారంభంలో, సిబిఇటి ప్రాజెక్ట్ కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను ఎన్టిపిసి మరియు జిల్లా అటవీ శాఖ అభివృద్ధి చేయాలి మరియు సమీప గ్రామాల గిరిజనులు మరియు వాన్ సభ్యులచే ప్రాజెక్ట్ నిర్వహణ మరియు నిర్వహణ కోసం అవసరమైన శిక్షణ ఇచ్చిన తర్వాత గిరిజన సమాజానికి అప్పగించబడుతుంది. సంరక్షణ సమితిలు (వియస్ యస్ లు). దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని అనంతగిరిలో సౌకర్యాలు, అటవీ సంరక్షణ మరియు రక్షణ మరియు సమాజ అభివృద్ధి పనుల నిర్వహణకు మాత్రమే ఉపయోగించాలి.

# సైకిల్ యాత్ర కు వెల్లి వచ్చిన స్వాములకు సత్కారం



అక్టోబర్ 15 న శబరిమల సైకిల్ పై ప్రయాణం అయ్యారు. కాగా వారు శబరిమల నవంబర్ 13 న చేరుకుని తిరిగి తగరపువలస చేరుకున్నారు. ఈ సందర్భంగా తగరపువలస మణికంఠ బ్రదర్స్ ఆదిమూలం నాగరాజు, సత్యనారాయణ లు వారిని వారిని సత్కరించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ గత మూడేళ్ళ

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : తగరపువలస నుంచి శబరిమలై సైకిల్ యాత్ర కు వెళ్ళి తిరిగి క్షేమంగా ఇంటికి వచ్చిన స్వాములకు మణికంఠ స్వీట్ అధినేత ఆదిమూలం నాగరాజు బ్రదర్స్ పూలమాలలు వేసి సాలువాతో ఘనంగా సత్కరించారు. . అక్టోబర్ 15 న తగరపువలస, రెడ్డిక సంతపేట ,శబరి గిరిష,మణికంఠ పీఠం నకు చెందిన 6గురు స్వాములు గుడ్ల నరసింహారెడ్డి, డి.సూరిబాబు, గురువులు రెడ్డి, కాకి సూరిబాబు వి.రమణారెడ్డి, అప్పలరమణ లు కిందట కరోనా సమయంలో అందరూ బాధ పడ్డారనీ, ఇలాంటివి రాకుండా అందరూ క్షేమంగా ఉండాలనీ ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మణికంఠ బ్రదర్స్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆద్యాత్మిక ను కలిగి ఉండాలనీ అన్నారు.

అయ్యప్ప స్వామి పాటో లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక మాల్యాద్రి, కొండబాబు , వెంపాడ శ్రీనివాసరెడ్డి, అప్పలరాజు పాల్గొన్నారు.

# కెజీబివి జూనియర్ కళాశాల ను ప్రారంభించిన

## మాజీ మంత్రి భీమిలీ శాసన సభ్యులు అవంతి శ్రీనివాసరావు





భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక గొల్లలపాలెంలో ఉన్న కె జీ బి వి విద్యా సంస్థ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాల ను గురువారం మాజీ మంత్రి భీమిలీ శాసన సభ్యులు అవంతి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ పక్కా భవనం నిర్మాణానికి సమగ్ర శిక్ష పథకం కింద కోటి పది లక్షల మంజూరుతో నిర్మించారు. అనంతరం తోటవీదిలో త్రాగునీటి పరిష్కారానికై 15 లక్షలు రూ నిధులతో పనులను శంకుస్థాపన చేశారు అలాగే బంతాట మైదానం లో ఫ్రీడమ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ ఎస్ .వెంకటరమణ, ఎం పి డి ఓ వెంకట రమణ, స్కూల్ హెచ్ ఎం గంగా కుమారి, మూడవ వార్డ్ కోర్పొరేటర్ గంటా. అప్పలకొండ నూకరాజు, మైలపల్లి షణ్ముఖరావు, కె.రాము నాయుడు, ఎస్ కరుణాకర్ రెడ్డి, పి ఎర్రయ్య రెడ్డి, ఎస్ వంశీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బివికె పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

## - కిమ్స్ కడల్స్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు

## - వ్యాధులపై అవగాహన పెరగాలి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : చిన్నప్పటి నుండె వ్యాధులపై అవగాహన పెంచడం వల్ల పిల్లలు శుభ్రత, పరిశ్రుభతను పాటిస్తారని కిమ్స్ కడల్స్ వైద్యులు అన్నారు. గురువారం షీలానగర్ లోని బివికె పాఠశాలలో కిమ్స్ కడల్స్, వైజాగ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పీడియాట్రిక్స్, డెంటల్, ఆఫ్తాల్మాలజీ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని విద్యార్థులకు కంటి, దంత, ఇతర పరీక్షలు చేశారు. అనంతరం చిన్నపిల్లల వైద్య నిపుణులు సంతోష్ కుమార్ రౌతు మరియు డాక్టర్. నిఖిల్ తెన్నేటి మాట్లాడుతూ చలికాలంలో వస్తున్న మార్పుల వల్ల చిన్నపిల్లలు వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంది. కాబట్టి తల్లిదండ్రులు ఖచ్చితమైన జాగ్రత్తలు పాటించాలి. పిల్లలకు గోరు వెచ్చని నీరు తాగించడం అలవాటు చేయాలి. చిన్నప్పటి నుంచే వారికి పరిశుభ్రతపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్యంగా జీవిస్తారు.

కిమ్స్ కడల్స్ యాజమాన్యం బివికే పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం గర్వించదగిన విషయమని పాఠశాల సిబ్బంది కృష్ణ మోహన్, జ్యోస్న, సుభాషిణిలు పేర్కొన్నారు. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా వివిధ పరీక్షలు నిర్వహించారని తెలిపారు.

ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయడం వల్ల ప్రజల్లో వ్యాధులపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కిమ్స్ కడల్స్ వైద్య బృదం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను
## సంపాదకీయం

### 'చరిత్రలో ఎన్నో కథలు కాగితాల మీద కనపడవు

'చరిత్రలో ఎన్నో కథలు కాగితాల మీద కనపడవు. ఎందుకంటే, అవి స్త్రీల శరీరాల మీద, మనసు మీద రాయబడతాయి' అంటారు పంజాబ్ తొలి మహిళా రచయిత్రి అమృతా ప్రీతం. ఆడపిల్లగా పుట్టినందుకు వివిధ దశలన్నీ కలిపి 100 మార్కులు వేసే పురుషాధిక్య సమాజం మనది. తరతరాలుగా స్త్రీల శరీరాలు, మనసులు ఇలా వుండాలి... అలా వుండాలి అంటూ తెరలు కట్టి, హద్దులు గీసి...వారి స్వేచ్ఛకు, హక్కులకు కట్టుబాట్లనే శృంఖలాలు వేసింది. మరోవైపు స్త్రీలను మార్కెట్‌లో వస్తువును చేసి సొమ్ము చేసుకుంటున్నారు. వాణిజ్య ప్రకటనల్లో మహిళ శరీరాన్ని కార్పొరేట్లు వస్తువుగా మార్చారు. అదే సమయంలో స్త్రీ వ్యక్తిత్వాన్ని, సృజనాత్మకతను గుర్తించే మానవీయతకు పురుషాధిక్యత అడ్డుపడుతూనే వుంటుంది. 'స్త్రీ శక్తిని, సృజనాత్మకతను ఒప్పుకోని పురుషుడు, తన అంతరాత్మని మోసం చేసుకోవడం తప్ప ఇంకేమీ కాదు. భారతీయ పురుషుడు ఇప్పటికీ సాంప్రదాయక స్త్రీలను చూడ్డానికి మాత్రమే అలవాటు పడి ఉన్నాడు. గొప్ప వ్యక్తిత్వమున్న స్త్రీలను గౌరవించడం అనే సౌజన్యం ఈ పురుషులకు రాదు' అంటారు అమృతా ప్రీతం.

'ఆధునిక మహిళ చరిత్రను తిరగ రాస్తుంది' అంటాడు గురజాడ. ఆకాశమే హద్దుగా ఎదుగుతున్న మహిళకు మనువాద భావజాలం, కట్టుబాట్ల సంకెళ్లు అడుగడుగునా అడ్డుపడుతూనే వున్నాయి. తను ధరించే దుస్తుల నుంచి నుదుటి బొట్టు వరకూ అన్నిటినీ కొన్ని శక్తులు శాసిస్తున్నాయి. విజ్ఞాన నిలయాలైన విశ్వవిద్యాలయాల్లో సైతం మహిళా టీచర్లు, విద్యార్థినులు జీన్స్ ధరించకూడదంటూ ఆంక్షలు. మరో కాలేజీలో హిజాబ్‌లు ధరించరాదంటూ హుకుం. అంతర్జాతీయ క్రీడల్లో రాణిస్తున్న వారికి సైతం వాళ్ల డ్రెస్ కోడ్‌పై కించపరిచే వ్యాఖ్యలు తప్పడంలేదు. ఇటీవలి కాలంలో కట్టుబాట్ల చట్రంలో బంధించే ప్రయత్నం మరింత పెరిగింది. చివరకు ఒక మహిళ గర్భం ధరించే హక్కు కూడా తన చేతిలో లేకుండా పోయింది. తనకు ఇష్టం లేకుండా తల్లి కమ్మని నిర్బంధించే హక్కు, అధికారం ఎవరికీ లేవు. అది ఆ మహిళ నిర్ణయించుకోవాల్సిన విషయం. పూర్తిగా ఆమె హక్కు. అంతేకాదు మహిళల నుదురు చూసి అవమానించడం పరిపాటిగా మారింది. చదువుకుని, ఆధునిక ప్రపంచంలో తిరుగుతూ, ఉద్యోగాల్లో రాణిస్తున్న మహిళలకు సైతం ఇలాంటి చేదు అనుభవాలు, పరాభవాలు తప్పడంలేదు. తాజాగా... మహారాష్ట్ర బిజెపి నేత శంభాజీ భిడే ఓ జర్నలిస్టు నుదుట బొట్టు లేదని ఆమెతో మాట్లాడానికి నిరాకరించాడు. 'నన్ను ప్రశ్నించే ముందు బొట్టు ధరించాలని తెలియదా..? నీతో మాట్లాడను. భారత స్త్రీలు బొట్టు లేకుండా విధవ రూపంలో కనిపించకూడద'ంటూ వ్యాఖ్యానించడం సిగ్గుచేటు. మహిళలు ఏ స్థాయిలోనున్నవారైనా, వారి ఆహార్యం పట్ల కించపరిచే వ్యాఖ్యలు చేయడం సంఘ పరివారానికి నిత్యకృత్యమైంది.

ఒకప్పుడు సతీసహగమనం అమలులో వుండేది. ఆ తర్వాత భర్త చనిపోతే ఆ మహిళ పూలు, బొట్టు, తాళి వంటివి తీసేయాలి. తెల్లచీర కట్టి, తలవెంట్రుకలు తొలగించి మూలన కూర్చోబెట్టేవారు. కానీ, భర్తతో వచ్చింది తాళి ఒక్కటే. చిన్ననాటి నుంచి అలంకరించునే పూలు, గాజులు, బొట్టు కాదు. వాటిని పెట్టుకోవాలా లేదా అనేది పూర్తిగా ఆమె ఇష్టం. 'ఆత్మ గౌరవాన్ని పోగొట్టుకోడం కంటే ప్రాణం పోవడం పెద్ద విషయం కాదు' అంటారు ఆఫ్రికన్ రచయిత్రి టోనీ మారిసన్. తన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునే హక్కు మహిళకు వుంది. 'ఒక స్త్రీగా నాకు ఒక దేశం లేదు/ ఒక స్త్రీగా.. నేను ఉండే స్థలమే దేశం... ప్రపంచం' అని ఆత్మ గౌరవంతో తన ఉనికిని, అస్తిత్వాన్ని ప్రకటిస్తుంది ఆంగ్ల రచయిత్రి వర్జీనియా వూల్ఫ్. స్త్రీలు ఇలాగే వుండాలని చెప్పే పురుషాధిక్య కట్టుబాట్ల సంకెళ్లను తెంచుకొని తన ఆత్మ గౌరవాన్ని నిలుపుకోవాలి. తమ ఇష్టాలకు బిగించిన కంచెలను, కంచుకోటలను తుత్తునియలు చేయాలి. ఆ దిశగా మహిళ అడుగులేయాలి. సమాజంలోని అభ్యుదయ శక్తులు అటువంటి వాటిలో భుజం భుజం కలపాలి. స్త్రీ, పురుష సమానత్వం అన్నింటా వెలుగొందాలి. అప్పుడే సమాజం పురోగమిస్తుంది.



గ్రేటర్ విశాఖ 54వ వార్డు టిడిపి అధ్యక్షులు కుట్ట కార్తిక్ ఆధ్వర్యంలో మాజీమంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చీరలు, పళ్ళు, పంచడం మరియు కేక్ కటింగ్ ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్, వార్డు సెక్రటరీ ఉప్పాడ శేఖర్, సదరం గోపీనాథ్, పీల రావణ, అవనాపు శ్రీనివాస్, పరుశురాం రెడ్డి, జె జె కుమార్, సుధాకర్, సోమేష్, సురేష్,వార్డ్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెలో రొంగలి



ఎస్. కోట (విజయభాను న్యూస్) : శృంగవరపుకోట నియోజకవర్గం, కృష్ణాపురం గ్రామంలో బంధువులు, ఆత్మీయులను కలిసి వారితో మాట్లాడుతూ వారి యోగక్షేమాలు తెలుసుకున్నా రొంగలి జగన్నాధం. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు మరియు సంక్షేమం గురించి వారికి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకొని వారి సమస్యలపై చర్చించారు, ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మళ్లీ 2024లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని 175/175 ఎమ్మెల్యేలను గెలిపించాలని అందులో మీ అందరి భాగస్వామ్యం కావాలని కోరిన రొంగలి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి మరియు ఎలమంచిలి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రొంగలి జగన్నాధం కోరారు. ఈ కార్యక్రమంలో అల్లు అప్పారావు, పైలా సన్యాసి దేవుడు, ఆర్. పోలినాయుడు, బొజ్జ భావన, ముసురాని సత్యం, కే. రమణ, పడాల వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పదవుల్లో బీసీలకు ఎప్పుడూ లేనంత ప్రాధాన్యత

మోసం చేశాడు. 25 ఏళ్లు వైఎస్ జగన్ సీఎంగా ఉంటారు. పేదల కోసం సీఎం జగన్ పనిచేస్తున్నారు. లోకేష్ అవలక్షణాలున్న వ్యక్తి. అలాంటి లోకేష్ పాదయాత్ర కాదు.. పొర్లు దండాలు యాత్ర చేసిన ప్రజలు నమ్మరు. లోకేష్, చంద్రబాబులకు వచ్చే ఎన్నికల తర్వాత రాజకీయ భవిష్యత్ ఉండదు. 2024 తర్వాత టీడీపీ కూడా ఉండదు" అంటూ విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు.

**బీసీలను తలెత్తుకుని తిరిగేలా చేశారు: మంత్రి వేణుగోపాలకృష్ణ**

మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ, బీసీలను దేశంలో ఏ ముఖ్యమంత్రి ఆదరించని విధంగా సీఎం జగన్ ఆదరించారన్నారు. బీసీలు తలెత్తుకుని తిరిగేలా చేశారన్నారు. "బీసీ రిజర్వేషన్ల కోసం ప్రైవేట్ బిల్లు పెట్టింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ప్రతి బీసీ ఇంటికి సంక్షేమాన్ని సీఎం జగన్ చేర్చారు. జయహో బీసీ సభను చరిత్రలో ఎన్నడు జరగని విధంగా నిర్వహిస్తాం" అని మంత్రి అన్నారు.

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి: నవమి ఉ.9.47; పూర్వాభాద్ర ఉ.9.44; రా.వ.7.00ల 8.33.

**శుక్రవారం 02 -12-2022**

a **మేషం** : దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహ కారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం.

b **వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆకస్మికంగా ప్రయాణం చేయవలసి వస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.

c **మిథునం** : కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. నిరుద్యోగులకు బోనస్ ప్రకటనల పట్ల అప్రమత్తత చాలా అవసరం.

d **కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులెదుర్కోవలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం.

e **సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.

f **కన్య** : భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

g **తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం.

h **వృశ్చికం** : నిరుద్యోగులకు బోగస్ ప్రకటనల పట్ల అప్రమత్తత అవసరం. సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఒక ప్రకటన మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. క్రీడల పట్ల ఆసక్తి పెరుగును. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది.

i **ధనుస్సు** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. కొత్త ఆదాయ మార్గాలు అన్వేషిస్తారు. విలువైన వస్తువులపై దృష్టి సారిస్తారు. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం అర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు.

j **మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కానుకలు, శుభా కాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం.

k **కుంభం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపారస్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగుమతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసివస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

L **మీనం** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

## పంచకర్ల రమేష్ బాబు ను సత్కరించిన విశాఖ మైనారిటీ నాయకులు



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): నూతనంగా నియమిచబడిన విశాఖ సిటీ వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు కి విశాఖ మైనారిటీ ముఖ్య నయకులు మాజీ శాసనసభ్యులు మాజీ వుడా చైర్మన్ ఎస్ ఎ రెహ్మాన్ అద్వర్యం లో ఘణ సత్కారం నిర్వహించారు . ఈ కార్యక్రమం లో మైనారిటీ సోదరులు స్థానిక మైనారిటీ సమస్యలను పార్టీ అధ్యక్షులు తెలిపర్చగా, పంచకర్ల రమేష్ సానుకూలంగా స్పందిస్తూ మైనారిటీలు వైస్సార్సీపీ పార్టీ బ్యాక్ బోన్ అని చెప్పారు . ఈ కార్యక్రమం లో రాష్ట్ర వైస్సార్సీపీ మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి ఐ హెచ్ ఫరూఖి ,రాష్ట్ర కాలుష్య నియంతరం మండలి సభ్యులు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ ,రాష్ట్ర హజ్ కమిటి సభ్యులు కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ , జీవీఎంసీ స్టాండింగ్ కమిటి సభ్యులు కార్పొరేటర్ బర్కత్ అలీ ,కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ షరీఫ్ , రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులు అఫ్రోజ్ , రాష్ట్ర నూర్ బాషా డైరెక్టర్ మున్ని సీనియర్ నాయకులూ గౌస్ ,రెహమతుల్లాహ్ బైగ్ , కె వి బాబా , మహమ్మద్ జుబైర్ , హబీబ్ ,బాబ్జి , మగబుల్ , దుబాయ్ బాషా , పర్వీన్ మరియు అధిక సంఖ్యలో మైనారిటీ సోదరులు , మతపెద్దలు పాల్గున్నారు .

## శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి సేవలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, పద్మజ దంపతులు



పూర్ణామార్కెట్ (విజయభాను న్యూస్): మార్గశిర మాసోత్సవాలు లో సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, పద్మజ దంపతులు శ్రీ శ్రీ శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి గర్భాలయంలో విశేష పంచామృత అభిషేకం తో పాటు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి ప్రత్యేక పూజ అనంతరం వేద పండితులు ఆశీర్వాదం చేసి, తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన సదుపాయాలు కల్పించారాని, ఈ సంధర్భంగా ఆలయ సిబ్బందిని ,ధర్మకర్తల మండలి చైర్ పర్సన్, సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఈవో శిరీష, ధర్మకర్తల మండలి చైర్పర్సన్ కొల్లి సింహాచలం, ఏ ఈ ఓ రాంబాబు ,ధర్మకర్తల మండలి సభ్యులు అనురాధ, సుబ్రహ్మణ్యం, సురేష్, మారుతి ప్రసాద్, ధనలతా తో పాటు పలువురు సభ్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శబరిమలకు తరలివెల్లిన భక్తులు



కొయ్యూరు (విజయభాను న్యూస్) : మండలంలోని రాజేంద్రపాలెం, సింగవరం గ్రామాలకు చెందిన 30 మంది అయ్యప్ప భక్తులు శబరిమలై అయ్యప్ప దర్శనానికి బయలుదేరారు. గురువారం బయలుదేరి నేరుగా శబరిమలై చేరుకొని అయ్యప్ప దర్శనం అనంతరం మధ్యలో వివిధ దేవాలయాలను దర్శించనున్నారు.

# రాష్ట్ర స్థాయిలో

## హరిపాలెం హై స్కూల్ విద్యార్థులు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) :
హరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతలకు చెందిన 8 మంది విద్యార్థిని, విద్యార్థులు ఇటీవల జరిగిన వాలీబాల్, త్రో బాల్, ఖో-ఖ, అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు వై జగదీశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులను వైయస్ఆర్ సిపి సీనియర్ నాయకులు మారిశెట్టి సూర్య నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను మేమెంటోలతో అభినందించారు . రాష్ట్రస్థాయికి ఎంపికైన కే శైలు, కే లక్ష్మి ప్రసన్న, బి అజయ్, కే భరత్, ఎన్ అఖిల, ఈశ్వర్, అశోక్, బాలశ్రీ హరిపాలెం హైస్కూల్ నుంచి ఎనిమిది మంది రాష్ట్ర స్థాయికి ఎంపికవడం పట్ల అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ ధర్మిరెడ్డి రాజును ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో కె ఆర్ కుమార్, టి.వెంకటేష్, వి గాంధీ ,ఎస్ కె బాషా , బాల కృష్ణ, హైమావతి అమ్మాజీ , రమణి , పట్నా యక్, సత్యనారాయణ విద్యార్థిని విద్యార్థు లను అభినందించారు.

# బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ ఆధ్వర్యంలో

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ




రాజమహేంద్రవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం స్దానిక గోరక్షణ పేట నందు ఉన్న బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం నుండి పుర వీధులు మీదుగా ఆర్.టి.సీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరికి.శ్రీనివాస్ మాట్లా డుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని కావున ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,ఎయిడ్స్ వ్యాధికి మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కర్రి.తిరుపతి రెడ్డి,ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు వై.సత్య నారాయణ మూర్తి,ప్రధాన కార్యదర్శి యస్.మురళీ ధర్,కోశాధికారి ఎమ్.శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు ఆర్.శ్యామ్ చంద్ర చిట్టిబాబు, ఉపాధ్యక్షుడు కె.రణధీర్, నగర శాఖ ప్రధాన కార్యదర్శి కెవివి. సత్య నారాయణ, గారా.ప్రసాద్, హెచ్.హరి బాబు, అద్దంకి.సూర్య,ఎమ్.ఉదయ రత్నం, ఏ.భవాణి,కె.లత తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో ధ్యాన సాధన చేయాలి



యానాం (విజయభాను న్యూస్) : శ్వాస మీద ధ్యాస అనే సాధన తో నిరంతరం పట్టుదలతో ధ్యాన సాధన చేయాలని విశాఖపట్నం జిల్లా అగనంపూడి కి చెందిన పిరమిడ్ మాస్టర్ వల్లన్ అన్నారు గురువారం ఉదయం స్థానిక ఎర్ర గార్డెన్స్ లో ధ్యాన మంది రంలో జరిగిన ధాన్య సాధన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని సాధించడానికి నిరంతరం కృషి చేయాలి అన్నారు ఎవరి సాధన వారు చేస్తేనే అది సాధ్యమవుతుంది అన్నారు నామమాత్రంగా ధ్యానం చేయడం వలన ఏమి జరగదు అన్నారు ఇంట్లో ప్రతి ఒక్కరూ జ్ఞాన సాధన చేసి అనుకున్న సాధించాలన్నారు తెల్లవారు జామున మూడు గంటల నుండి ఐదు గంటల వరకు ఈ సాధన చేయాలన్నారు మిగిలిన టైం లో కూడా ఎప్పుడైనా సాధన చేయవచ్చునా అన్నారు.పంచభూతాలను పకృతిని ప్రసన్నం చేసుకుంటే ఏదైనా సాధ్యమైన అన్నారు ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ టెక్కుడు వెంకటరావు కాపగంటి ముకుంద కుమార్ గ్రామాల చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 5న మండల సమావేశం

## - ఎంపిడిఒ మేరీరోజ్

కొయ్యూరు (విజయభాను న్యూస్) : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 5న నిర్వహిస్తున్నట్లు కొయ్యూరు ఎంపిడిఒ మేరీరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపిపి బడుగు రమేష్ అధ్యక్షతన జరగనున్న సమావేశానికి మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు. గత సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై తీసుకున్న చర్యలను వివరించాలని సూచించారు.

# ఎయిడ్స్ పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) ఎయిడ్స్ పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉమారాణి తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం జూనియర్ కళాశాల నుంచి విద్యార్థినీ,విద్యార్థులు తో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఎయిడ్స్ పై జాగ్రత్తలు పాటించాలని, అపోహాలు వద్దని చెప్పారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదనీ జాగ్రత్తలు పాటించాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,ఎన్ ఎస్ ఎస్ పిఓ వేణుగోపాల్,ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఐ సి టి సి ఆధ్వర్యంలో రాలి నిర్వహించి నట్లు సిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ సిద్ధార్థ కుమార్ చెప్పారు. ఈ ర్యాలీ ఆసుపత్రి నుంచి పాత బస్టాండ్ వరకు నిర్వహించి అనంతరం మనోహారం చేశారు. ఈ ర్యాలీలో డైట్ విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఐ సి టి సి కౌన్సిలర్ రాలి వెంకట్రాజు, డాక్టర్ కనకదుర్గ డాక్టర్ పూర్ణిమ డాక్టర్ వర్షిని జూనియర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ పి ఓ వేణుగోపాల్ మైలపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 02 నుంచి

# ఇగ్నో వార్షిక పరీక్షలు ప్రారంభం

విశాఖపట్నం, (విజయభాను న్యూస్ ): ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) డిసెంబర్ 2022 వార్షిక పరీక్షలు ఈ నెల 02 వ తారీఖు నుంచి జరపడానికి ఏర్పాట్లు చేసింది. ఈ పరీక్షల కోసం దేశ వ్యాప్తంగా 834 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు వాటిలో 85 పరీక్షా కేంద్రాలు దేశంలోని వివిధ జైళ్లలో ఏర్పాటు చేశారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో 5 జిల్లాల్లో 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ 7 కేంద్రాలలో సుమారు 4000 మంది విద్యార్థులు పరీక్షలు రాయటానికి సిద్ధంగా వున్నారు. వీరందరికీ హాల్ టికెట్లు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు. అర్హత కలిగిన విద్యార్థులు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లోకి వెళ్లి తమ హాల్ టిక్కట్లను డౌన్లోడ్ చేసుకోవాలని దానితో పాటు తమ గుర్తింపు కార్డులతో పరీక్షలకు హాజరు కావాలని ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు కోరారు. విద్యార్డులు పరీక్షలు రాసే క్రమంలో ఇతరులకు ముఖ్యంగా సహ విద్యార్థులకు, పరీక్షా కేంద్రాల సిబ్బందికి, ఇగ్నో అధికారులకు సహకరించాలని కోరుతున్నారు. మొబైల్ ఫోన్స్ వంటి సాంకేతిక ఉపకరణాలు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవు. ఇగ్నో జారీ చేసిన గుర్తింపు కార్డు తప్పని సరిగా తీసుకు రావాలి. మరిన్ని వివరాలకు ఉషోదయ జంక్షన్, ఎంవిపి కాలనీ లో వున్న ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని లేదా సంబంధిత పరీక్షా కేంద్రాలను ముందుగానే సంప్రదించాలి.

# డయాలసిస్ బాధితుడు కు 10 వేలు పింఛను అందజేత

## - యువజన విభాగం అధ్యక్షుడు యడ్ల నాయుడు



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని మొగలిపురం గ్రామంలో డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న రాయి శివాజీ కి పదివేలు రూపాయలు పింఛను గురువారం ఉదయం యువజన విభాగం అధ్యక్షుడు యడ్ల నాయుడు ,సోషల్ మీడియా కన్వీనర్ ఐ డి బాబు అందజేశారు. ఈ సందర్భంగా యడ్ల నాయుడు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం లో భాగంగా గత నెలలో మొగలిపురం గ్రామంలో పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పర్యటించిన సమయంలో మొగలిపురం గ్రామానికి చెందిన రాయి శివాజీ డయాలిసిస్ తో బాధపడుతున్న ఆ కుటుంబం ను చూసి చలించిపోయిన ఎమ్మెల్యే అక్కడకి అక్కడే అనకాపల్లి డిఎం మరియు హెచ్ఓ కి ఫోన్లోనే పింఛన్ మంజూరు చేయమని ఆదేశించడం అయింది , డిసెంబర్ నెల ఒకటవ తేదీ గురువారం తెల్లవారుజామున మొగలిపురం గ్రామ వాలేంటర్ మరియు వైస్సార్సీపీ నాయకులు చేతులు మీదుగా డయాలిసిస్ పేషెంట్ అయిన రాయి శివాజీ కి పది వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా కిడ్నీ బాధితుడు రాయి శివాజీ హర్షం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ,పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు కి ,కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గండి ముత్యాలనాయుడు,పైల రామునాయుడు, బత్తిన వెంకట్, ఐ గోపి,సిరపరపు నవీన్ ,వాలేంటర్ సిరపరపు ఝాన్సీ పాల్గొన్నారు.

# అనీల్ నీరుకొండ డెంటల్ కాలేజ్ ఆధ్వర్యంలో ర్యాలీ




భీమునిపట్నం : విజయబాను న్యూస్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని సంగివలస, అనిల్ నీరుకొండ డెంటల్ కాలేజ్ ఓరల్ మెడిసిన్ & రేడియాలజీ, పాథాలజీ & మైక్రో బయాలజీ విభాగాల విద్యార్థి- విద్యార్థినులు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా 2022 సంవత్సరం యొక్క థీమ్ - సమానం" అనే నినాదం తో ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవి వల్ల వచ్చే ఎయిడ్స్ పై ప్రజలలో అవగాహన కల్పించడానికి ఈ ర్యాలీ ని నిర్వహించినట్లు విద్యార్థినీ, విద్యార్థులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీ కృష్ణ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్ ,ఓరల్ మెడిసిన్ & రేడియాలజీ విభాగ అధిపతి డాక్టర్ బదరి రామకృష్ణ , ఓరల్ పాథాలజీ & మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ వేణు నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబానికి సహాయం

## - మాజీ సొసైటీ కార్మికులు ఉదారత




ములగాడ (విజయభాను న్యూస్ ): గత 12 ఏళ్ళుగా షిప్ యార్డ్లో మాజీ సొసైటీ కార్మికుడిగా పనిచేసిన కార్మికుడు భాస్కర పుల్లయ్ గుండె పోటుతో మరణించాడు. ఈ నేపథ్యంలో కార్మికుడు బాస్కరపుల్లయ్ ఇద్దరు చిన్న పిల్లలతో ఉన్న ఆ కుటుంబానికి తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో అతను 12 ఏళ్ళ సర్వీసు లో మంచి గుర్తింపు సంపాదించిన వారు స్వచ్ఛందంగా సేకరించిన రూ 42 వేల విరా ళాలను డిడిఎస్ఆర్ విభాగం డిజిఎం ఐ.రామకృష్ణ రావు చేతుల మీదుగా పలువురు సీనియర్ మేనేజర్ దిలీప్, మేనేజర్లు లొకొండ బిస్వాయ్, రాజెష్ నాయిక్ పర్యవేక్షణలో బాధిత కుటుంబానికి అందించారు.ఈ సందర్భంగా డీజీఎం ఐ.రామకృష్ణరావు బాధిత కుటుంబానికి సానుభూతి తెలుపుతూ, పుల్లయ్య అంకిత భావంతో పనిచేసే వారిని కొనియాడారు.

విరాళాలు సేకరణలో సారధ్యం వహించిన మాజీ సొసైటీ కార్మికులు విజయ్( పప్పు), భాస్కర్ పాడీలు సొసైటీ లో భాగంగా రూ 42వేల నగదును అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటికార్మికులు యేసు, యూవీ రావు, కిరణ్, హరి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పూర్వవైభవానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలి

## విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్ ): తెలుగుదేశం పూర్వవైభవానికి అందరూ సమిష్టిగా కృషిచేయాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ గండి బాబ్జీ గారు పిలుపునిచ్చారు టీడీపీ రాష్ట్ర బీసీ సాధికారిక సమితి గవరా కమ్యూనిటీ డైరెక్టర్గా నన్ను అనగా విల్లూరి తిరుమల దేవి చక్రవర్తి నూతనముగా టిడిపి రాష్ట్ర పార్టీ నియమించినందుకు విశాఖ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో మర్యాదపూర్వకంగా బాబ్జి నీ కలిసి పుష్పగుచ్ఛమిచ్చి,శాలువాతో సత్కరించి గౌరీ,పరమేశ్వరుల ప్రతిమ బహుకరించారు. అనంతరం బాబ్జి గారు నన్ను సాలువ మరియు బొకేతో సత్కరించి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని దీవించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పటిష్ఠతకు చేస్తున్న కార్యక్రమాలను విల్లూరి తిరుమల దేవి ఆయనకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను, అకృత్యాలను ప్రజల్లోకి వివరించాల్సిన అవసర ముంద న్నారు. ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని,రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రావడం తధ్యమని, ఎటువంటి బెదిరింపు లకు, ప్రలోభాలకు లొంగకుండా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

ఈ కార్య క్రమంలో 27 వ వార్డు కార్పొరేటర్ గొలగాన వీరారావు బుజ్జి, విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, విశాఖ దక్షిణ నియోజకవర్గ ముస్లిం సెల్ అధ్యక్షుడు ఎండి ఎలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న యువకుడు అరెస్టు

మాకవరపాలెం(విజయభాను న్యూస్) : మండల కేంద్రమైన మాకవరపాలెం ఆర్టీసి బస్టాండ్ వద్ద గంజాయి తరలిస్తున్న యువకుడిని అరెస్టు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు ఆర్టిసి బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న గుండం రాజు రేవంత్ అనే యువకుడిని ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెబుతుండటంతో అతని బ్యాగ్‌ను తనిఖీ చేయగా నాలుగు కిలోల గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. ఈ మేరకు రేవంత్‌ను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

## అనంతగిరి గిరిజన సంఘం కార్యాలయంలో సిఐటియు కార్యదర్శి కిల్లో మోస్య అధ్యక్షతన

## విద్యుత్ శాఖ 3 మండలాల కార్మికుల సబ్ డివిజన్ కార్యవర్గం కమిటీ ఎన్నిక...





అనంతగిరి (విజయభాను న్యూస్): అధ్యక్షుడుగా సమర్ధి అప్పలస్వామి, కార్యదర్శిగా డి.అబీష్ కుమార్ 16 మందితో నూతన కమిటీ ఏర్పడింది. ముఖ్య అతిథిగా అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు హాజరు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం రెండవ సారి అధికారంలో వచ్చిన తర్వాత దేశంలో కార్మికు లకు, కార్మికుల హక్కులకు రక్షణ లేకుండా పోయింది. దేశంలో 100 సంవత్సరాలుగా సంపదించి పెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్.ఐ.సి,రైల్వే, విమానయన, బి.ఎస్.ఎన్.ఎల్, విద్యుత్ శాఖ, స్టీల్ ప్లాంట్ పరిశ్రమలను వారి బంధువులనుఅదాని, అంబానీ లకు కారుసోకగా అమ్మి కార్మికుల హక్కులను కాలారాస్తునాడు.

రాష్ట్రంలో జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఒక్క మాట ఎన్నికల తర్వాత ఒక్క మాట కరెంటు డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న కరెంటు కార్మికులను అధికారంలో వచ్చిన వెంటనే పర్మినెంట్ చేస్తాను,అదిఎమి పెద్ద పని కాదని పాదయాత్ర చేస్తూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాట ఇప్పుడు పర్మినెంట్ చెయమని అడుగుతే పోలీసులతో నిర్భంధంలో పెట్టి కార్మికుల గొంతు నొక్కి హక్కులను కాలరాస్తు నాడు ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల సమస్యలు పరిష్కరం కావటంలేదు.

ప్రజా సంఘాలు అన్ని కలసి సిఐటియు అండదండలతో కార్మికుల సమస్యలపై ఉద్యమించాలని ఈ నెల 20,21న పాడేరులో జరిగే సిఐటియు మహసభలకు కార్మికులు పాల్గొని జయప్రధం చెయలని పిలుపునివ్వడం జరిగింది.

నూతన కమిటీ సభ్యులుగాఉపాధ్యక్షులు:1కిల్లో. గోపి,2డి.బాస్కర్, 3,ఎస్.సత్యనారాయణ,4.డి.సతీష్,5.కె.నూకరాజుసహాయకార్యదర్శిలుగా:1ఎ స్.ధర్మ 2,జె.లచ్చు 3,కె.దాసు,4.జి.రవి5.బి.అప్పలరాజు,కోధికారి. టి.నిరంజన్, ఎమ్.దొరఈ కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో.మోస్య, సిఐటియు నాయ కులు ఎస్.నాగులు, జన్ని.సుబ్బారావు కార్మికులు మూర్తి, సతీష్, మద్దు జగన్నాథం, ధర్మ,మూడు మండలాల కార్మికులు పాల్గొన్నారు.

## రజిత వస్త్రాలంకరణలో కన్యకా పరమేశ్వరి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): విశాఖపట్నం వన్ టౌన్ ప్రాంతంలో కృప మార్కెట్ వద్ద పరమేశ్వర ఆలయంలో మార్గశిరమాసం ఉత్సవాల్లో భాగంగా రెండవ గురువారం సందర్భంగా అమ్మవారి మూలవిరాట్ కు రజిత వస్త్రాలంకరణ చేసి భక్తులకు దర్శనం కలిగించారు.

మార్గశిర మాసం రెండవ గురువారం సందర్భంగా ఆలయంలో అమ్మవారి మూలవిరాట్ కు ప్రాతఃకాల ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారికి రజిత వస్త్రాలంకరణ జేశారు. ఈ సందర్భంగా దేవాలయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు అరిసెట్టి దినకర్, గ్రంధి రామకృష్ణారావు మరియు కోశాధికారి సుగ్గు శివకుమార్ మాట్లాడుతూ మార్గశిర మాసం లో వచ్చే ఐదు లక్ష్మి వారములు అమ్మవారి కి ప్రత్యేక అలంకరణ చేయుచున్నట్లు మరియు ప్రతి లక్ష్మివారం నాడు మహిళల చే సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు సామూహిక లలితా సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం దేవాలయ ఆస్థాన మండపంలో ప్రధాన అర్చకులు శ్రీ ఆర్ బి బి కుమార్ శర్మ నేతృత్వంలో సుమారు 250 మంది మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించినట్లు మరియు పూజలకు సంబంధించిన యావత్తు సామగ్రి దేవస్థానం వారే ఉచితంగా సమకూర్చినట్లు మరియు మధ్యాహ్న భోజన ప్రసాదం అందరికీ అందజేసినట్లు మార్గశిర మార్గశిర మాస ఉత్సవ కమిటీ చైర్మన్ పాలూరి ఉత్తమ్, పాలూరి వరప్రసాదులు తెలిపారు చేశారు. ఈనాటి కార్యక్రమంలో పెనుగొండ చైతన్య, సివిఎన్ రామకృష్ణ, కార్యక్రమ సలహాదారు దుర్గా నూకేశ్వర రావు మరియు దేవస్థాన సంఘ మహిళా విభాగపు సభ్యులు కట్టమూరి ప్రసన్న కుంచం సత్యవతి కడిమిశెట్టి దంతేశ్వరి తదితరులు పాల్గొని కార్యక్రమాలను నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు ముఖ్యంగా మహిళా భక్తులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షములు, తీర్థ ప్రసాదములు పొందారు.

# సంక్షేమ ఫలాలే వైసీపీకి శ్రీరామరక్ష

### - డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



కె.కోటపాడు/దేవరాపల్లి, (విజయభాను న్యూస్ ): పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు గురు వారం మండలంలోని మండలం లంకవానిపాలెం, దీక్షతుల పాలెం గ్రామల్లో గడపపంచాయతీలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మూడేళ్ల కాలంలో ఆయా కుటుంబాలకు పథకాల రూపంలో పొందిన లబ్ధి గురించి సంఖ్యా రూపంగా వివరించారు. గడపగడపకు వెళ్తున్న మంత్రికి స్థానికంగా ఉన్న ప్రజలు కొన్ని సమస్యలను వివరించగా వాటిని మంత్రి పరిష్కరించారు. సిమెంట్ రోడ్లు, కాలువలు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పింఛన్లు పక్క గృహాలు రేషన్ కార్డులు మంజూరు చేయాలని వాటి సమస్యలను తొలగించాలని పిఎం కిసాన్ నగదు అందించాలని సాంకేతి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. అంగ న్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ట్రాన్స్కో అధి కారులు కరెంట్ సమస్యలు పరిష్కరిం చాలని ఆదేశాలు జారీ చేసి రోడ్డుకి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను వాటి సమస్యలు త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.



## వారోత్సవాల సందర్భంగా ముమ్మర తనిఖీలు



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్. పాడేరు:నిషేధిత మావోయిస్టులు వారోత్స వాల నిర్వహణకు పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పోలీసులు వారి వ్యూహాలకు తిప్పికొట్టే విదంగా ముందస్తు చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా పాడేరు ఎస్ ఐ లక్ష్మణ్ నేతృత్వంలో స్పెషల్ పార్టీ, సిఆర్పి ఆఫ్ బలగాలతో గురువారం వారపుసంతలో, పాడేరు, జోలాపుట్ మార్గ మధ్యలో సాధారణ తనిఖీలు చేస్తూ వాహన తనిఖీలు క్షుణ్ణంగా పరిశీలించి వదిలి పెట్టారు. అనుమానీతుల వివరాలు అడిగినిర్ధారించుకొనెకే వదిలి పెట్టారు.

గుత్తుల పుట్టు వారపుసంతలో అణువణువు గాలింపు చర్యలు చేపట్టారు. అలాగే పట్టణంలో వివిధ ప్రాంతాల్లో వెళ్లి అనుమనితులు ఎవ్వరైనా వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా ఇల్లు అద్దెకు ఇవ్వరాదని సూచించారు. తనిఖీల్లో పోలిష్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగార్ధులకు ఉచిత శిక్షణ

పరవాడ(విజయభాను న్యూస్): పోలీస్ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు రాంకీ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 6511 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతకు రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు ఎం.వి. రామిరెడ్డి గురువారం విడుదల చేసిన ఓ పర్యటనలో పేర్కొన్నారు. శ్యామ్ ఇన్స్టిట్యూట్ వారి సాంకేత సహకారంతో కానిస్టేబుళ్లు ,సబ్ ఇన్స్పెక్టర్లు ఉద్యోగాల కోసం పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మాచర్ల, బాపట్ల, కర్నూలు, మచిలీపట్నం, చల్లపల్లి, ఒంగోలు, విశాఖపట్నం, తిరుపతి, తదితర కేంద్రాల్లో ఈ నెల 10న ఉదయం 9:30 గంటలకు ఉచిత శిక్షణకు అర్హత పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి నుండి ఆరవ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు కూడా చేసుకోవచ్చు అన్నారు. అర్హత పోటీల్లో ఉత్తీర్ణత సాధించిన 300 మంది యువతీ యువకులకు గుంటూరు జిల్లా పెదపరిమిలోని రాంకీ ఫౌండేషన్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో శిక్షణతో పాటు వసతి, స్టడీ మెటీరియల్, ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.మరో 500 మంది యువతకు ఆన్లైన్లో కూడా శిక్షణ ఇవ్వ నున్నట్లు పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ప్రతి ఆదివారం మాక్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 10వ తేదీన జరిగే అర్హత పరీక్ష తదనంతరం రెండు రోజుల్లోనే ఫలితాలు విడుదల చేస్తామన్నారు. అర్హత సాధించిన యువతకు ప్రిలిమినరీ పరీక్షతోపాటు ఫిజికల్ టెస్ట్, మెయిన్ పరీక్ష వరకు ఉచితంగా శిక్షణ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు రాంకీ ఫౌండేషన్ వెబ్ సైట్ www.ramkyfoundation.orgను వీక్షించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9390502357 నంబర్ను సంప్రదించాలని కోరారు.

## నునపర్తి వైస్ సర్పంచ్ పైడిరాజు ఔదార్యం




అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : ఆపదలో ఉన్న వారిని ఆర్థికంగా ఆదుకుంటూ మానవత్వాన్ని చాటుకున్నారు నునపర్తి వైస్ సర్పంచ్ యాండ్ర పైడిరాజు . నునపర్తి పంచాయతీ శివారు జేపీ అగ్రహారం గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం కల్లుగీత కార్మికుడు యాండ్ర తాతబాబు చెట్టు మీద నుంచి పడిపోయి జీవనో పాధికి ఇబ్బంది పడడంతో గురువారం నునపర్తి వైస్ సర్పంచ్ యాండ్ర పైడిరాజు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. అలాగే ప్రతి నెల 1000 రూపాయలు అందచేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి, బసనబోయిన దేవి (వార్డు నెంబర్), యాండ్ర అప్పలరాజు, కాకర సూరిబాబు, రెడ్డి అప్పలరాజు, యాండ్ర రాజు, బసవ బోయిన నెల్లూరు, యాండ్ర అప్పారావు తదితరులు ఉన్నారు .

## గడప గడపకు ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే వాసుపల్లి

### - సంక్షేమ పథకాలు అమలులో అర్హతే కొలమానం

### -ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంతోషంగా ఉన్నారు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుస్థిరంగా సుభిక్షంగా ఉంచే శక్తి ఒక్క జగన్మోహన్ రెడ్డి కి మాత్రమే ఉందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని వార్డు లో రెండవ రోజు గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ ఆశీర్వదించేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాల లబ్ధిని,గత మూడేళ్లలో మండలం లో ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజానీకం ముందు ఉంచేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సీఎం రూపకల్పన చేశారన్నారు.గ్రామంలో ఎవరికైనా, ఎట్లాంటి సమస్యలు ఉన్నా వాటిని సంబంధిత అధికారుల ద్వారా తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.పథకాల అమలులో మరింత సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించడమే లక్ష్యంగా 'గడప గడప కు ప్రభుత్వం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాల పట్ల ప్రజల్లో మరింత అవగాహన, చైతన్యం కల్పించే విధంగా చివరి లబ్దిదారునికి కూడా పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని వారి నుంచే తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ మూడున్నర సంవత్సరాలలో ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన ప్రయోజనాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. గ్రామ సచివాలయాలన్నింటినీ సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. గడప-గడప కు ప్రభుత్వం ప్రోగ్రాం 29వార్డ్ కార్పొరేటర్ ఉరికూటి నారాయణ రావు, వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు& స్టేట్ యూత్ సెక్రటరీ మన్యాల శ్రీను. కనీవిని ఎరుగని రీతిలో దేశంలో ఎక్కడా లేని విదంగా 31లక్షల మందికి జగనన్న ఇళ్ల స్థలాలు కేటాయించిన ఘనత సీఎం జగన్ కే చెందుతుందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. మరో 30సంవత్సరాల వరకు సీఎం గా జగన్ నే ప్రజలు కోరుకుంటున్నారు. ఆదర్శ సీఎం జగన్ ని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు పేదప్రజల అభ్యున్నతే సిఎం జగనన్న లక్ష్యం ఇప్పటికే 98 శాతం పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ దని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సచివాలయం పరిధిలో ప్రధానమైన సమస్యల్లో భాగంగా... (1) టిడ్కో హౌసెస్ కొరకు డీడీ కట్టిన వారికి హౌసెస్ / సైట్స్ రానివారికి రెండవ దఫా లో ఇల్లు /ఇళ్ల స్థలాలు మంజూరు చేయించాలని (2) రేషన్ కార్డ్స్, పెన్షన్స్ మంజూరు చేయాలనీ... (3) శానిటేషన్ రెగ్యులర్ గా చేయాలని ...

ప్రతీ సచివాలయానికి ?.20లక్షలు కేటాయింపు అభివృద్ధి లో భాగంగా... (1) వెంకటేశ్వరనగర్ లో పాడైన అంగన్వాడీ భవనం కూలదీసి దాని స్థానం లో కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని.. ఈ కార్యక్రమంలో 29వార్డ్ కార్పొరేటర్ ఉరికూటి నారాయణ రావు, వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, స్టేట్ యూత్ సెక్రటరీ మన్యాల శ్రీనివాస్, స్టేట్ నాగవంశం డైరెక్టర్ కనకల ఈశ్వర్, స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ నీలాపు లక్ష్మి, 31వార్డ్ కార్పొరేటర్ బిపిన్ కుమార్ జైన్, స్టేట్ నాయకులు బుల్లెట్ రవి, కోరాడ సురేష్, బెవర మహేష్,బొండాడ వెంకటరావు, సిటీ సెక్రటరీ అడపా శివ,పల్లా రాధ, కండిపిల్లి సతీష్లి , కిషోర్, అరుగుల రాజు, గోలగాని సతీష్, శ్రీనివాస్ రావు, ఉమా, శేఖర్, కిరణ్, బోర అప్పలరెడ్డి, అప్పలరాజు, కొండబాబు, అరుణ శ్రీ, రాజు, నర్సింగ్, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి భక్తులకు రెండో గురువారం రోజున మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. శిరీష తెలిపారు.రెండో గురువారం సందర్బంగా శ్రీ అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారని .బుధవారం అర్ధరాత్రి దాటాక శ్రీ అమ్మవారికి అభిషేకాలు,అష్టోత్తర శతనామార్చనలు, సహస్ర నామార్చనలు నిర్వహించాక భక్తులకు గురువారం అర్ధరాత్రి ఒంటి గంట నుండి దర్శనాలు కల్పించినట్లు పేర్కొన్నారు. మహిళలు, వృద్దులు,గర్భిణీలు పిల్లలకు ప్రత్యేక వసతులు కల్పించడంతోపాటు క్యూల్లో ఉన్న పిల్లలు,గర్భిణీలు, వృద్ధులకు బిస్కెట్లు, త్రాగునీరు, మజ్జిగ పంపిణీ చేసామన్నారు.అదేవిధంగా వృద్ధులు, గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధతో టౌన్ కొత్త రోడ్డు నుంచి ఉచిత ఆటోల్లో దేవస్థానంకు చేర్చి శ్రీ అమ్మవారి దర్శనాలు కల్పించామని .భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్నీ ఏర్పాట్లు చేశామని చెప్పారు.క్యూలైన్లు టౌన్ రోడ్డు వరకు వెళ్లినప్పటికీ లైన్లో ఉన్న భక్తులందరికీ నిర్ణీత కాల వ్యవధిలో శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేశామని .భక్తులకు టాయిలెట్స్ సౌకర్యం, ఉచిత వైద్య సదుపాయం ఏర్పాటు చేశామని వెల్లడించారు. శ్రీ అమ్మవారి భక్తులకు మధ్యాహ్నం ఉచిత అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ అమ్మవారి భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా దేవస్థానం అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.గురువారం ఏ ఒక్కరి వద్దనుండి కూడా ఎటువంటి ఫిర్యాదులు రాలేదని పిల్లలు వారి తల్లిదండ్రులు శ్రీ అమ్మవారి దర్శించుకుని సంతోషించారని తెలియజేసారు .రెండో గురువారం సందర్భంగా ప్రత్యేక బస్సులను నగరంలోని పలు ప్రాంతాల నుండి అమ్మవారి దేవస్థానం వరకు ఉచితంగా నడపామని .భారీ పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.

శ్రీ అమ్మవారిని గురువారం దర్శించుకున్న వారిలో మేయర్ శ్రీమతి గొలగాని హరి వెంకట కుమారి,స్థానిక ఎమ్మెల్యే శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్,శాసన మండల సభ్యులు శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్డీఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల ఇతర ప్రముఖులు ఉన్నారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూట్ ఆఫీసర్ కె.శిరీష,ధర్మకర్తల మండలి చైర్మన్ కొల్లి సింహాచలం మరియు ధర్మకర్తలు తెలియజేశారు.

# సిరిపురం జంక్షన్లో డబ్ల్యుఎన్ఎస్ కొత్త డెలివరి కేంద్రం



విశాఖపట్నం, 2022: డబ్ల్యుఎన్ఎస్ లిమిటెడ్ గ్లోబల్గా వ్యాపార ప్రక్రియ నిర్వహణ (బిపిఎం) పరిష్కారాలని అందించే అగ్ర ప్రదాత, నేడు విశాఖపట్నం (వైజాగ్), ఆంధ్రప్రదేశ్లో దాని సరికొత్త డెలివరి కేంద్రం యొక్క ప్రారంభాన్ని ప్రకటించింది. ఈ కేంద్రం షిప్పింగ్ మరియు లాజిస్టిక్స్, హెల్త్కేర్, బ్యాంకింగ్ మరియు అర్థిక సేవలు, బీమా మరియు హై-టెక్ మరియు వృత్తిపరమైన సేవలతో సహా, వైవిధ్యమైన పరిశ్రమల కొరకు డిజిటల్-ఫస్ట్ ఇండస్ట్రీ-స్పెసిఫిక్ సోల్యూషన్స్ డెలివర్ చేయడంలో డబ్ల్యుఎన్ఎస్కి ఇప్పటికే ఉన్న సామర్థ్యాలను ఇంకా బలపరచుకోనిస్తుంది. ఈ కేంద్రం యొక్క ప్రారంభోత్సవ సమయంలో, డబ్ల్యుఎన్ఎస్ యొక్క సిఈఓ, కేశవ ఆర్.మురుగేశన్, అన్నారు,"విశాఖపట్నంలోని డబ్ల్యుఎన్ఎస్ యొక్క కొత్త డెలివరి కేంద్రం ఈ సచేతనమైన నగరంలో మా లక్షిత విస్తరణని మార్క్ చేస్తుంది. 2021లో 50 మంది ఉద్యోగుల కన్నా తక్కువ మందితో ప్రారంభించి, నేడు మేము గడచిన రెండు సంవత్సరాలలోనే 2,000కు పైగా ఉద్యోగస్తులను జోడించుకుంటూ 3,300 మంది కన్నా ఎక్కువ మంది ఉద్యోగస్తులతో మా ఉనికిని పెంచుకున్నాము. దీనికి అదనంగా, విశాఖపట్న కేంద్రం నుంచి భౌగోళికంగా కూడా క్లయింట్స్కి అందించే సేవల లోతుని విస్తరించాలని డబ్ల్యుఎన్ఎస్, ఒక రొబుస్ట్ నైపుణ్య హబ్ని నిర్మించాలని చూస్తోంది. క్లౌడ్, డేటా ఎనలిటిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సైబర్సెక్యూరిటీతో సహా ఇన్-డిమాండ్ స్కిల్-సెట్స్ కలయికతో సరైన నైపుణ్యాన్ని ఈ నగరం అందిస్తోంది.

ఐటి-బిపిఎం పరిశ్రమకి నైపుణ్యం లభ్యత మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క నిలకడైన మద్దతు నగరం ఐటి-బిపిఎంకి ఎంపిక గమ్యంగా వేగవంతంగా పెరగడం కాటలైజింగా ఉంది." డబ్ల్యుఎన్ఎస్ యొక్క కొత్త కేంద్రం వైజాగ్ ఐటి పార్క్ లిమిటెడ్. ఉడా పరిసరాల్లో సిరిపురం జంక్షన్ వద్ద ఉన్నది.

# వెన్నలపాలెంలో 65మంది రోగులకు మందులు పంపిణీ



## పరవాడ వైద్యాధికారి డా.రంజిత్ కుమార్

పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలము వెన్నలపాలెం గ్రామ పంచాయితీలో ప్యామిలి పీజిషియన్ విధానంలో బాగంగా 65మందికి బిపి, షుగర్ మరియు ఇతర ఇతర వ్యాదులుకు పరవాడ పిహెచ్ సి వైద్యాదికారి డాక్టఫ్ రంజిత్ వైద్య పరిక్షీలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు..

ఈ కార్యక్రమంలో పిహెచ్ సి వైద్యాదికారులు తధితర్లు పాల్గోన్నారు.

# స్టాఫ్ కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్స్ ఎన్నికలలో 9మంది విజయం



ములగాడ (విజయభాను న్యూస్ ): హిందుస్థాన్ షిప్ యార్డ్ స్టాఫ్ కో -ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్స్ ఎన్నికలలో 9మంది డైరెక్టర్స్ గా విజయం సాధించారు. గురువారం షిప్ యార్డులో ఉదయం 8గం లకు ప్రారంభమై సాయంత్రం 5గం ల వరకు జరిగిన ఎన్నికలో 11మంది పోటీ చేయగా షిప్యార్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ,ఐ ఎన్ టి యు సి ,గుర్తింపు యూనియన్ ,బీఎంఎస్ ,ఓబీసీ ,ఎస్సి ఎస్ టి అసోసియేషన్ బలపర్చిన అభ్యర్థులు 9మంది డైరెక్టర్స్ గా విజయం సాధించారు. మొత్తం 1635 ఓట్లకు 527 ఓట్లు పోలయ్యాయని, కనకరాజు ఎర్ర ,కె .శ్రీనివాసరెడ్డి,గొర్లె దిలీప్ కుమార్, గుంటపు మంగరాజు, నూకరాజు చింతాడ ,పాలిశెట్టి వరప్రసాద్, పోలవరపు శంకర సుధాకర్, మండి సూరిబాబు,రఘు లు డైరెక్టర్స్ గా విజయం సాధించారని ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.

గెలిచినవారికి షిప్యార్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ,ఐ ఎన్ టి యు సి ,గుర్తింపు యూనియన్ ,బీఎంఎస్ ,ఓబీసీ ,ఎస్సి ఎస్ టి అసోసియేషన్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం

## పాడేరు శాసనసభ్యులు కొటగుల్లి భాగ్యలక్ష్మి...





అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు.ప్రజల సమస్యల పరిష్కరించడానికే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రతి గడపలోని సమస్యలనూ గుర్తించి వాటిని ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని ఆమె తెలిపారు. పాడేరు మండలం వంతాడపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని సిప్పి పుట్టు, అల్లివరం, వనగరాయి నక్కలపుట్టు, కిండంగి, సిరిబయలు గ్రామాల్లో గురువారం లిగడపగడపకు మన ప్రభుత్వంలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరై గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. మొత్తం 522 గడపలను సందర్శించి స్వయంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఏ విధంగా పొందగలుగుతున్నారన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈరోజు ఒకటో తేదీ సందర్భంగా పింఛన్ సొమ్మును వాలంటీర్లు సమయానికి తెచ్చి ఇచ్చారా? లేదా? అన్న విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఈ మూడున్నరేళ్ల పాలనలో ప్రభుత్వం పాలన గురించి ప్రజాస్పందన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక సమస్యల పరిష్కారానికి ఆస్కారం లభించిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు గడప గడపకు తిరగడం అన్నది ఒక ఆంధ్ర ప్రదేశ్ లోని సాధ్యమైందని ఆమె తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకూ పరిష్కారం చూపగలుగు తున్నామని తెలిపారు. ఒకపక్క అధికారులు మరోపక్క ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని భాగ్యలక్ష్మి చెప్పారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏవైతే హామీలు ఇచ్చారో ఇచ్చినటువంటి వాటిల్లో 98% అమలు చేసినటువంటి ఘనత ఆయనకే దక్కిందని చెప్పారు. రాష్ట్రంలో తీసుకొచ్చిన పాలనా సంస్కరణలను దేశమంతా అమలు చేయడానికి మిగిలిన రాష్ట్రాలు కూడా ప్రస్తుతం ఆలోచన చేస్తున్నాయని ఆమె అన్నారు. కేరళ , పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు మన రాష్ట్రంలో అమలు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థలను అక్కడ కూడా ప్రారంభించాలని ఆలోచన చేస్తున్నాయని అంటే ఎంత గొప్ప వ్యవస్థను తీసుకువచ్చారో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు మాదల రమణమ్మ, కిండంగి సర్పంచ్ఛుం బేరిశ్రీలక్ష్మి, ఎంపీపీసొనారిరత్నకుమారి ఎంపీటీసీలులి లకే రామకృష్ణ పాత్రుడు, సల్లా చిట్టెమ్మ, సర్పంచులు, సీదరి రాంబాబు, వంతాల రాంబాబు, గొల్లూరి నీలకంఠం, లకే పార్వతమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సరస్వతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. సీదరి మంగ్లన్న దొర, సోనారి రమణమూర్తి, మినిములూరు కన్నాపాత్రుడు, మహిళ నాయకులు కోడ సుశీల, లకే రామసత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ సంబరాల్లో కెజిబివి విద్యార్థినిల ప్రతిభ రాష్ట్ర స్థాయికి ఎంపిక



అల్లూరిజిల్లా. విజయభాను న్యూస్ : పాడేరు:గిరిజన ప్రాంతాల్లో వివిధ పాఠశాలాలోవిద్యానభ్య సిస్తున్న గిరిజన విద్యార్థుల కళ నైపుణ్యాలను గుర్తించడానికి ప్రతి ఏటా ముందుగా జిల్లా స్థాయి మొదలుకుని,రాష్ట్ర స్థాయి వరకు జాతీయ సైన్స్ కాంగ్రెస్' చిల్డ్రన్స్, పేరిటా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తారు.అందులో భాగంగానే గత వారం రోజుల నుంచి అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి జాతీయ సైన్స్'కాంగ్రెస్ చిల్డ్రన్స్'కార్యక్రమంలో పాడేరు మండలం, లగిసపల్లి కస్తూర్భా గాంధీ విద్యాలయంలో 9 వ తరగతి చదువుతున్న ఎ.రూపవతి, ఎం.అనుష్కలు చక్కటి నైపుణ్యం ప్రదర్శించి జాతీయ బాలల సైన్స్'కాంగ్రెస్ లో ఫోకల్ థీమా 2వవిభాగంలోహెల్త్ ఈజ్ వెల్త్ లోగిరిజనులకు ఎంతోమేలుచేస్తున్న బత్తిర్' పాల్ తయారుచేయు విధానాన్ని విజ్ఞాన నైపుణ్యం తో వివరించారు.

దీంతో మొదటి బహుమతి విజేతలుగా ఎంపికయ్యారు. వీరిని జిల్లా విద్యాశాఖాధికారి డా రమేష్, జిల్లా డిఎస్ఓ టి. నాగేశ్వరరావు, జిల్లా సైన్స్'కో. ఆర్డినేటర్స్' రమణ మూర్తి, జానకి రామారావు, చేతుల మీద మెమోంట్స్ అందజేశారు.అంతే కాకుండా వీరిని రాష్ట్ర స్థాయికి ఎంపికచేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు.

# గవర్నర్ చేతుల మీదుగా పిఓ అవార్డు తీసుకోవడం హర్షనీయం

## పంచాయత్ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు నాగరాజు



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్. పాడేరు : జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారాగిరిజనులకు అందిస్తున్న సేవలకు మంచి గుర్తింపు లభించింది. విస్తృతంగా నిర్వహిస్తున్న రక్త దాన శిభిరాలు ఏర్పాటు, రక్త సేకరణను గుర్తించి ఐటిడిఎ పిఓ రోణంకి. గోపాలకృష్ణ,రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు బిశ్వ భూషణ్ హరి చందన్ చేతుల మీదుగా అవార్డు పురస్కారం అందు కోవడాన్నిహర్షనియమన్ని ,పంచాయత్ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్ర. నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఐటిడిఎ కార్యాలయంలోపిఓ గోపాల క్రిష్ణ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచం ఇచ్చిసాలువతో సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన కొద్దిసేపు పిఓ తో మాట్లాడుతూ... భవిష్యత్తులో మరింత విస్తృతంగా రెడ్ క్రాస్ సేవలను అందించాలన్నారు.గిరిజన ప్రాంతంలో సికిల్సేలిమియా వ్యాధితోఅనేకమందిబాధపడుతున్నారని,ఈ రక్తపు నిల్వల ద్వారా అనేకమంది ప్రాణాలు కపడగలుగుతారని, మంచి కార్యక్రమం మొదలు పెట్టినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న వివిధసమస్యలపై మాట్లాడారు.

వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు, ఇండియన్ రెడ్ క్రాష్ సొసైటీ అల్లూరి సీతారామరాజు జిల్లా వైస్ ఛైర్మన్ సోనాయి.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమి పూజ

భీమునిపట్నం: జీవీఎంసీ భీమిలి జోన్ ఒకటవ వార్డ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలకు దివిస్ యాజమాన్యం 16 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఒకటో వార్డ్ కార్పొరేటర్ అక్రమాని పద్మావతి రామానాయుడు ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా వైసీపీ సీనియర్ నేత రామానాయుడు మాట్లాడుతూ విద్యా మరియు విద్యార్థుల అభివృద్ధికై దివిస్ సంస్థ వివిధ రూపాలలో అందిస్తున్న సహకారం అభినందనీయమని కోరిన వెంటనే పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణ చేపట్టి పాఠశాల రక్షణకై సహకరించినందుకు దివిస్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# హిందూ ధర్మ ప్రచారంలో 502 ఆలయాలు నిర్మాణం

- ప్రయోగాత్మకంగా ఉదయం 7.30 నుండి 8 గంటల మధ్య బ్రేక్ దర్శనం
- పది రోజులపాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం
- అలిపిరి వద్ద స్పిరిచువల్ సిటీ నిర్మాణ పనులకు డిజైన్లు ఖరారు
- చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బోర్డు సమావేశం



తిరుమల/తిరుపతి (విజయభాను న్యూస్) : టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి అధ్యక్షతన బుధవారం తిరుమల అన్నమయ్య భవనంలో బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బోర్డు తీసుకున్న ప్రధాన నిర్ణయాలు .

1)- హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మత్స్యకార ప్రాంతాల్లో మొదటి విడతలో 502 ఆలయాలు నిర్మించాం. రెండో విడతలో శ్రీవాణి ట్రస్టు నిధులతో దశలవారీగా ఆలయాల నిర్మాణం చేపడతాం. ఈ ఆలయాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు సమరసత సేవ ఫౌండేషన్‌తోపాటు దేవాదాయశాఖ ద్వారా, ఆయా జిల్లా యంత్రాంగాల ద్వారా నిర్మించేందుకు చర్యలు చేపడతాం. 2)- డిసెంబర్ ఒకటో తేదీ నుంచి తిరుమల శ్రీవారి ఆలయంలో ఉదయం 7.30 నుండి 8 గంటల మధ్య బ్రేక్ దర్శనం ప్రారంభిస్తాం. ఒక నెలపాటు ప్రయోగాత్మకంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటాం. తిరుపతి లోని మాధవంలో శ్రీవాణి ఆఫ్ లైన్ టికెట్లు, గదులు కేటాయించడం జరుగుతుంది. 3) జనవరి 2న వైకుంఠ ఏకాదశి పర్వదినానికి సంబంధించి గతంలో అనుసరించిన విధానాన్ని కొనసాగిస్తాం. పది రోజులపాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. ఇందుకోసం రోజుకు 25 వేలు చొప్పున 2.50 లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఆన్లైన్ లో విడుదల చేస్తాం. అదేవిధంగా రోజుకు 50,000 చొప్పున 5 లక్షల సర్వదర్శనం టైం స్లాట్ టోకెన్లు తిరుపతిలో కౌంటర్ల ద్వారా మంజూరు చేస్తాం. దర్శన టికెట్ ఉన్నవారిని మాత్రమే ఆలయంలో దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. దర్శన టికెట్ లేనివారు తిరుమలకు రావచ్చుగానీ దర్శనానికి అనుమతించబడరు.

4) తిరుమల శ్రీవారి ఆలయ ఆనంద నిలయం బంగారు తాపడం పనుల కోసం ఫిబ్రవరి 23 నుంచి బాలాలయ నిర్మాణం ప్రారంభిస్తాం. 6 నెలల్లో తాపడం పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. ఈ సమయంలో శ్రీవారి దర్శనం కొనసాగుతుంది. తాపడం పనుల కోసం భక్తులు సమర్పించిన బంగారాన్ని వినియోగిస్తాం. బంగారు తాపడం పనుల కోసం 1957-58 సంవత్సరంలో టీటీడీ అనుసరించిన విధానాన్నే అనుసరిస్తాం.

5) అలిపిరి వద్ద స్పిరిచువల్ సిటీ నిర్మాణ పనులకు డిజైన్లు ఖరారు చేశాం. త్వరలో మొదటి దశ టెండర్లను పిలవడం జరుగుతుంది.

6) టిటిడిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, కార్పొరేషన్ ఉద్యోగులకు వేతనాల పెంపునకు సంబంధించి అధ్యయనం చేసేందుకు ఈఓ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశాం. వచ్చే బోర్డు సమావేశంలో ప్రతిపాదనలు సమర్పిస్తారు.

7) భక్తుల సౌకర్యార్థం తిరుమలలోని నందకం విశ్రాంతి గృహంలో మంచాలు తదితర ఫర్నీచర్ కొనుగోలుకు రూ.2.95 కోట్లు మంజూరు.

8) తిరుమల రెండో ఘాట్ రోడ్డులో రక్షణ గోడ నిర్మాణానికి రూ.9.05 కోట్లతో టెండరుకు ఆమోదం.

9) తిరుమల బాలాజి నగర్ ప్రాంతంలో అంతర్గత రోడ్లు, పార్కింగ్ ప్రదేశం, మురుగుకాల్వల నిర్మాణానికి రూ.3.70 కోట్లు మంజూరు.

10) తిరుమల శ్రీ పద్మావతి విశ్రాంతిగృహం వద్ద గదుల ఆధునీకరణ ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.3.80 కోట్లు మంజూరు. 11) ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన 12 రకాల ఉత్పత్తులను రాష్ట్ర రైతు సాధికార సంస్థ సహకారంతో ఎపి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఆమోదం.

12) జమ్మూలో నిర్మాణంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పలు అభివృద్ధి పనులు, వసతులు కల్పించేందుకు గాను 10 రకాల పనులను రూ.7 కోట్లతో చేపట్టేందుకు ఆమోదం.

13) తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో బాలుర హాస్టల్ భవనంలో అదనపు అంతస్తు నిర్మాణానికి రూ.3.35 కోట్లు మంజూరు.

14) టిటిడి ఆసుపత్రులు, డిస్పెన్సరీలకు గాను మందుల కొనుగోలుకు రూ.2.56 కోట్లు, సర్జికల్ సామగ్రి కొనుగోలుకు రూ.36 లక్షలు మంజూరు.

15) తిరుపతిలోని శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధి పనుల కోసం రూ.3.75 కోట్లు మంజూరు.

16) టిటిడిలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 2022 శ్రీవారి బ్రహ్మోత్సవ బహుమానం చెల్లింపునకు ఆమోదం. టిటిడిలో 7 వేల మంది రెగ్యులర్, 14 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు.

రెగ్యులర్ ఉద్యోగులకు - 14000/-

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు - 6850/-.

అనంతరం టిటిడి ఈఓ ఎవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ తిరుమలలో లడ్డు కౌంటర్లలో ఇటీవల తలెత్తిన సమస్య గురించి సుదీర్ఘంగా వివరించారు.

ప్రస్తుతానికి లడ్డూ కౌంటర్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేవని మరో పది రోజుల్లో నూతన సిబ్బంది ద్వారా లడ్డూ కౌంటర్లు నిర్వహిస్తామని తెలిపారు.

# స్థాయి సంఘంలోని అంశాలన్నీ ఆమోదం

- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశంను శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయి సంఘ సమావేశ మందిరంలో జరిగింది. స్టాండింగ్ కమిటీ అంశాలలో మొత్తం 26 అంశాలు పొందుపర్చగా, అందు కూలంకుశంగా చర్చించిన పిదప అన్ని అంశాలు ఆమోదం పొందాయని చైర్పర్సన్ తెలిపారు.

ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులందరితో పాటు అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు, కార్యదర్శి పి. నల్లనయ్య, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, చక్రవర్తి, కార్యనిర్వాహక ఇంజనీరు భాస్కర్ బాబు, జివిఎంసి పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యంలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతి

అమరావతి: పార్వతీపురం మన్యం జిల్లాలో రూ.600 కోట్లతో కొత్త మెడికల్ కాలేజీ ఏర్పాటుకు పరిపాలనపరమైన అనుమతిని మంజూరు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. టీచింగ్ ఆస్పత్రితోపాటు హస్టళ్లు, క్వార్టర్లు, నర్సింగ్ కాలేజీ, అనుబంధ భవనాలతో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. కొత్త మెడికల్ కాలేజీకి పరిపాలన అనుమతి మంజూరు చేసిన నేపథ్యంలో కేంద్రానికి ప్రతిపాదనలు పంపాల్సిందిగా వైద్యవిద్య సంచాలకులను ఆదేశించింది.

# ఎయిడ్స్ పై ప్రజలలో అవగాహన పెంచాలి

**ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంక్షేమానికి ఒక నెల జీతం విరాళం రూ.1,10,000/- అందజేసిన కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున**





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అసమానతలను అంతం చేయడానికి అందరూ ఏకమవ్వాలని, ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం ఆయన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఎయిడ్స్ వ్యాదిగ్రస్తులతో కలసి అల్పాహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ సోకిన వారిని అందరితో సమానంగా చూడాలని, కొత్తగా ఏ ఒక్కరూ కూడా హెచ్ ఐ వి భారిన పడకుండా అవగాహన కలిగించాలన్నారు. ఇప్పటికే ఎయిడ్స్ సోకిన వారిని ఎటువంటి వివక్షత చూపకుండా సామూహికంగా కలుపుకొని పోవాలని ఇందుకోసం అన్ని ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు కృషి చేయాలన్నారు. అదే విదంగా రక్తపరీక్షలు చేసేటప్పుడు, రక్తమార్పిడి చేసే సమయంలో వైద్యులు తగు జాగ్రత్తలు తీసుకొని ఎయిడ్స్ వ్యాప్తి కాకుండా చూడాలన్నారు.

ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంక్షేమానికి తన వంతు విరాళంగా ఒక నెల జీతాన్ని రూ 1,10,000/- చెక్కు రూపేణా డి.ఎల్.ఓడా.పూర్నేంద్రబాబు కు అందజేసారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంక్షేమానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన DLO కన్వీనర్ గా ఎయిడ్స్ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలియజేసారు. అనంతరం చిన్నారులతో కలిసి అల్పాహారం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వైద్య సంచాలకులు డా.ఎం.ఉమా సుందరి, డి.ఎల్.ఓ డా.పూర్నేంద్రబాబు, జిల్లా ప్రోగామ్ అధికారులు, డా.ఎన్.జీవనరాణి, డా.ఎం .రమారెడ్డి, వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సేవా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా రూపొందించాలి

విశాఖపట్నం : ఓటరు జాబితాను రూపొందించే క్రమంలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా రూపొందించాలని , ఈ విషయంలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రాజీవ్ కుమార్ ,కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి అధికారులను ఆదేశించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు విస్తృత ప్రచారం చేయాలని గురువారం సాయంత్రం ఢిల్లీ లోని ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్?లో ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున,జాయింట్ కలెక్టర్ కె .యస్ . విశ్వనాథన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో1945 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, సుమారు 18 లక్షలు ఓటర్లు కలిగి ఉన్నామని కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు.

ఈసీ రేషియో 738 ఉన్నదని తెలిపారు . అమ్మఒడి , జగనన్న విద్యా దీవెన పథకాల సమాచారం తో కొత్త ఓటర్ల నమోదుకు చైతన్యం కలిగిస్తున్నామని వివరించారు.బీఎల్వోస్ ను కాలేజీలకు ,ఇంటింటికి పంపించి సమాచారం సేకరణ చేస్తున్నామని అన్నారు.

పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి , పరిష్కరిస్తామని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ కు తెలిపారు.

అలాగే జిల్లా వ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసి ఓటర్లుగా చేర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి డిఆర్వో శ్రీనివాస మూర్తి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఇఆర్వోలు, ఏఈఆర్వోలు , ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com